


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 12, ఆగస్టు 2024 16 పేజీలు


## నూతన రెవిన్యూ ఆర్ఓఆర్ 2024
# ముసాయిదా బిల్లుపై చర్చ విజయవంతం




వరంగల్ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ మహ్మద్ ఇక్బాల్ 9లో..



# రుణమాఫీ అందని రైతులు

16 లో..



- రెండు విడతల్లో పలు ఆటంకాలు
- ఆన్‌లైన్ లోపాలను చూపుతున్న అధికారులు
- ఆచరణలో అమలు కాని రుణమాఫీ

భూపాలపల్లి, ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ పథకం ఇంకా చాలా మంది రైతులకు అందకపోవటంతో ఆందోళన చెందుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎటువంటి నిబంధనలు లేకుండా రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటించినప్పటికి వేలాది మందికి రుణమాఫీ కాకపోవటం అయోమయంలో పడేసింది. ఎన్నికల సమయంలో తెలంగాణలోని రైతులకు పలు బ్యాంకులలో తీసుకున్న రుణాలను ఏక కాలంలో రెండు లక్షల లోపు మాఫీ చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో అమలు కాకపోవటం రైతాంగంలో నిరాశకు గురిచేస్తున్నది.

## సివిల్ ఆసుపత్రిలో
# మందుల కొరత



16లో..

- అత్యవసర సేవలు నిలిపివేత
- ప్రతి కేసును ఎంజీఎంకు రెఫర్
- మధ్యలోనే ప్రాణాలు కోల్పోతున్న రోగులు

చిట్యాల, ప్రభాతవార్త
నిరుపేదలకు ప్రభుత్వ వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభుత్వ వైద్యం పట్ల అంకితభావం, అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేసింది. ఆ మేరకు మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో మందుల కొరత ఏర్పడి రోగులు ప్రభుత్వ వైద్యానికి దూరంగా ఉంటున్నారు. వైద్యులు చేసేదేమీ లేక ప్రైవేట్ ఆసుపత్రులక మందుల కొరత ఏర్పడి రోగులు ప్రభుత్వ వైద్యానికి దూరంగా ఉంటున్నారు.

## ఆదర్శ వివాహాలతోనే
# సామాజిక పరివర్తన



8లో..

- వరంగల్ ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- ఆదర్శ వివాహాలను తల్లిదండ్రులు ప్రోత్సహించాలి
- సీపీఐ నేతలు చాడ వెంకట్‌రెడ్డి కూనంనేని సాంబశివరావు

## రోగుల పాలిట
# యమపాశం.. రోహిణి ఆసుపత్రి?




16లో..

- కాలం చెల్లిన మందుల విక్రయాలపై విచారణ చేపట్టరా..?
- అధికారులు కాసులకు కక్కుర్తి పడ్డారా
- వివరణకు స్పందించని డ్రగ్ ఇన్‌స్పెక్టర్
- కలెక్టర్ , ఎమ్మెల్యే నాయిని స్పందించాలంటున్న ప్రజలు

హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త:
ఓరుగల్లు నగర కేంద్రంగా మెడికల్ మాఫియా రాజ్యమేలుతుంది. కార్పొరేట్ ఆసుపత్రులు రోగులకు యమపాషాలుగా మారాయా అంటే అవుననే చెప్పవచ్చు. గతంలో హన్మకొండ నగరంలోని అనేక కార్పొరేట్ ఆసుపత్రుల్లో ..

# సాగునీటి రంగాన్ని విధ్వంసం చేశారు







### లక్ష 21వేల కోట్లు ఖర్చుపెట్టి ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు

### ధరణి పేరుతో దొరలు భూములు పంచుకున్నారు

### 2026 ఆగస్టు 15 వరకు సీతారామ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో వినియోగంలోకి వస్తుంది

### మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:** గత పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష 21వేల కోట్లు ఖర్చుపెట్టి ఒక ఎకరానికి కూడా నీరు ఇవ్వలేదని రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం వైరాలో ఈనెల 15న సీఎం రేవంత్ రెడ్డి పాల్గొనే సభా ప్రాంగణాన్ని పరిశీలించి రెవిన్యూ గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి విలేకర్ల సమావేశంలో పాల్గొన్నారు. నీటి కేటాయింపులు చేపట్టకుండా ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో లక్షల కోట్లు దోచుకున్న కేసీఆర్ తెలంగాణకు తీవ్ర ద్రోహం చేశారని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి, క్యాబినెట్ అంత నిర్ణయించి తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం జరిగేలా ప్రణాళికలు తయారు చేసి సీతారామా ప్రాజెక్టు నీటిని రాజీవ్ కెనాల్ ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 11 మండలాల పరిధిలో మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టుల కింద సుమారు 1.75లక్షల ఎకరాలు సాగులోకి వచ్చేలా ఏర్పాట్లు చేశామన్నారు. రెండేళ్లలో సీతారామ ప్రాజెక్టు పూర్తవుతుందని వేల కోట్లు ఖర్చు చేసి ఆయిన సరే సీతారామ ప్రాజెక్టును పూర్తి చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం కనీసం గోదావరి నీటి కేటాయింపులకు కూడా చేపట్టకుండా పనులు ప్రారంభించిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే 67టీఎంసీల నీటి కేటాయింపులు వచ్చేలా జీవో తీసుకొని వచ్చి కేంద్ర ప్రభుత్వంతో ఆమోదం చేయించినట్లు తెలిపారు. గత 8నెలలుగా గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ సీఎం రేవంత్‌రెడ్డి పాలనను గాడిలో పెడుతూ అన్ని రంగాలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం రూ.7.18లక్షల కోట్లు అప్పులు మిగిల్చి పోయిందని ప్రజలు చెల్లించిన పన్నులతో అవినీతికి పాల్పడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు తీరుస్తూ అభివృద్ధిని గాడిలో పెడుతున్నామన్నారు. రూ.31వేల కోట్లు రుణమాఫీ చేస్తున్నామని 40రోజుల్లోనే ఒకేసారి రూ.2లక్షల లోపు రుణమాఫీ చేసి దేశంలోనే చారిత్రాత్మక పాలన దిశగా సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంతో పాలన కొనసాగుతుందన్నారు. పేదల భూములను దోచుకొని రెవిన్యూ చట్టాన్ని మార్చేశారని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంతో రెవిన్యూ చట్టాన్ని మార్పులు చేస్తున్నామని ప్రజలు, మేధావులు అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరి సలహాలను పరిగణలోకి తీసుకుంటున్నామని అవసరమైతే మేధావి అనే చెప్పుకునే 80వేల పుస్తకాలు చదివిన దొర ఇచ్చే సలహాలు మంచివైతే తీసుకుంటామన్నారు. ఎల్ఆర్ఎస్ సమస్య కూడా త్వరలోనే పరిష్కారం అవుతుందని 25లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రెండు నెలల పరిష్కారం చూపిస్తామన్నారు. కొత్త రేషన్‌కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు ప్రత్యేకంగా తయారు చేయిస్తామన్నారు. 4.5 ఇందిరమ్మ ఇళ్లు ఈ నెల చివరి వరకు బారబార్‌గా మంజూరు చేయడం జరుగుతుం దన్నారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ అప్పులు మిద్దె చెల్లిస్తూనే అభివృద్ధి సంక్షేమాన్ని తీసుకెళ్తున్నామన్నారు.

**ఆగస్టు 15 చారిత్రాత్మక రోజు :- మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి**

ఆగస్టు 15న సీఎం రేవంత్‌రెడ్డి వైరా పర్యటన సందర్భంగా రాష్ట్ర ప్రజలకు చారిత్రాత్మక రోజుగా మిగలనుందని రూ.2లక్షల రుణమాఫీ, 10లక్షల ఎకరాలకు గోదావరి జలాలు వచ్చే రోజుగా చరిత్రలో మిగులుతుందన్నారు. గత ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు నీటి కేటాయింపులు జరపకుండానే పనులు ప్రారంభించిందని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి 67టీఎంసీల నీటిని కేటాయించేలా ఏర్పాట్లు చేశామన్నారు. నాగార్జున సాగర్ చివరి భూములకు సాగర్ నీళ్లు లేకపోతే గోదావరి జలాల ద్వారా నీళ్లు అందించే కార్యక్రమమే సీతారామ ప్రాజెక్టు అన్నారు. ఏన్కూరు లింక్ కెనాల్‌కు రాజీవ్ కెనాల్ అనే పేరుతో 1.20లక్షల ఎకరాలకు గోదావరి జలాలను స్థిరీకరిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం రూ.1.81లక్షల కోట్లు ఖర్చు చేయడం కట్టిన ప్రాజెక్టులు కూలిపోవడం, ఒక ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వకపోవడం గత ప్రభుత్వం జరిగిందన్నారు. సీతారామ ప్రాజెక్టు రాష్ట్రంలోనే అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టుగా ప్రభుత్వం చూస్తుందన్నారు. ఎన్ని వేల కోట్లు ఖర్చు అయిన సీతారామ ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. 2026 ఆగస్టు 15 వరకు పూర్తిస్థాయిలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చే కార్యక్రమాన్ని పూర్తి చేస్తామన్నారు. జిల్లా రైతులు సీతారామ ప్రాజెక్టు పనులు పూర్తి కావాలంటే భూసేకరణకు అవసరమైన భూములను ఇవ్వాలని రైతులు సహకరించాలన్నారు. ప్రాజెక్టు ప్రధాన 14వ కిలోమీటర్ వరకు 1 నుండి 8వ ప్యాకేజ్‌లలో పనులు పూర్తి అయ్యాయన్నారు. 9.85కిలోమీటర్ల వద్ద మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం ద్వారా పినపాక నియోజకవర్గంలో 15,795ఎకరాలకు సాగునీరు అందనుంద న్నారు. అందుకోసం 252 ఎకరాలు కలుపుకొని రూ.115.71 కోట్ల పనులతో అక్కడ పనులు చేపడుతున్నామన్నారు. ప్రధాన కాలువ 74వ కిలోమీటర్ వద్ద ప్యాకేజ్ 1 ద్వారా 33 ఎకరాలకు రూ.663.49 కోట్లతో భూసేకరణ చేపడుతున్నామన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, మార్క్ఫెడ్ మాజీ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, కట్ల రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# కళలను ప్రోత్సహించి ఆదుకోవాలి







### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ఖమ్మం కల్చరల్, ఆగస్టు 11, ప్రభాతవార్త:** ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి ఆహ్వాన నాటిక పోటీల మూడో రోజు సందర్భంగా ఆదివారం రాత్రి రాష్ట్ర రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. అన్నాబత్తుల రవీంద్రనాథ్ ఫోటోకి దండ వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ కళలను ఇంత అద్భుతమైన స్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లడం చాలా అభినందనీయమని అన్నారు. ఇక్కడ స్థానిక కళా పోషకులు ఇటువంటి కార్యక్రమాలను మరింత ప్రోత్సాహన్ని అందించాలని భగవంతుడు వారికి ఆయురోగ్యాలను అందించాలని కోరారు. ఏడు సంవత్సరాలుగా ఇంతటి స్థాయి కార్యక్రమాన్ని భుజాన వేసుకుని నడిపిస్తున్న అన్నాబత్తుల రవీంద్రనాత్ కళ సాంస్కృతిక సంస్థ సుబ్రహ్మణ్యకుమార్, అదే విధంగా కళాపరిషత్ ప్రజానాట్యమండలి సంస్థలు అభినందనీయమని అభివర్ణించారు. కళలకు సంబంధించిన అవసరాలు సౌకర్యాలు ఏమైనా ఉన్నా వాటిన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని పరిష్కారం చేస్తామని మాటిచ్చారు. ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి రెండు లక్షలు మంజూరు చేస్తుందని వివరించారు. భవిష్యత్తులో మరింత ప్రోత్సాహన్ని ఇచ్చే విధంగా నేను కృషి చేస్తానని రేపు మీ కళారంగానికి సంబంధించిన జూపల్లి ఖమ్మం వస్తున్నారని వారితో చర్చించి ఈ సమస్యలన్నింటిని పరిష్కారంలోకి తీసుకొస్తానని హామీ ఇచ్చారు. ఇటువంటి కార్యక్రమాలు మన ఖమ్మం గుమ్మంలో మరింత వెలుగొందాలని ఆకాంక్షించారు. రంగ స్థల సీనియర్ కళాకారులు నటులు వందల మంది కళాకారులకు అండగా నిలిచిన పూతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్‌కి సన్మానం నిర్వహించారు. పొంగులేటి శాలువా కప్పి దండ వేసి మెమోంటో అందించి స్టంబాద్రి అవార్డును ప్రదానం చేసి సన్మానించారు. కృష్ణ ప్రసాద్ గురించి వారి కళల కృషి గురించి వివరించారు. కృష్ణ ప్రసాద్ లాంటి కళాకారులు ఉన్నారు కాబట్టే కళలు జీవం పోసుకుంటున్నాయని అన్నారు. ముందుగా ప్రదర్శించిన ఇంద్ర ప్రస్తావనం ప్రేక్షకులను కనువిప్పు కలిగించింది అనంతరం ఈ సభకు మోటమర్రి జగన్మోహన్‌రావు అధ్యక్షత వహించగా కర్ణాటక కృష్ణ ఎండీ జబ్బర్, దేవేంద్ర, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాంతకంగా మారిన కాలుష్యం

### సగరాల కాలనీలో యథేచ్ఛగా రబ్బరువైర్లు ప్లాస్టిక్ కాల్చుతున్న వైనం

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



ఖమ్మం నగరంలోని రమణగుట్టకు తూర్పు వైపున ఉన్న సగరాల కాలనీలో నిత్యం ప్లాస్టిక్ విద్యుత్ వైర్లు ఇతర టైర్లు మంట వేసి కాల్చడం వల్ల ప్రాణాంతకమైన కాలుష్యం వెలువడుతోంది. ఇక్కడి కొందరు వైర్లు తీసుకువచ్చి కాల్చడం ద్వారా వాటి నుంచి సిల్వర్‌ను రాగిణి బయటికి తీస్తారు. వాటిని కాల్చే సమయంలో దట్టమైన పొగ ఆ ప్రాంతంలోని అన్ని గృహాల్లోకి వ్యాపిస్తుంది. ఆ పొగ ద్వారా ఆయా ప్లాస్టిక్ నుంచి వెలువడే ప్రమాదకరమైన మాలిక్యుల్స్ ప్రజల ఆరోగ్యానికి అత్యంత హానికరంగా మారుతుంది. దీనివల్ల భయంకరమైన క్యాన్సర్ లాంటి వ్యాధులు సోకే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వీటిని కాల్చేందుకు ఈ జనావాసాల మధ్య కాకుండా ఊరి బయటకు తీసుకెళ్లి కాల్చాలని ఆయా వ్యక్తులకు ఈ డివిజన్ కార్పొరేటర్ భర్త కాంగ్రెస్ నాయకుడు ముస్తఫా పలుమార్లు వారిని హెచ్చరించటంతో పాటు వారి ఇండ్లకు మున్సిపల్ జవాన్లను పంపి మరి కట్టడి చేసే ప్రయత్నం చేస్తున్నప్పటికీ వారు ఆ పద్ధతిని మానుకోవడం లేదు. దీని వల్ల ఆయా కుటుంబాలకు సంబంధించిన పిల్లలకు సైతం భయంకరమైన జబ్బులు వచ్చే అవకాశం ఉంది. ఈ విషయాన్ని వారు అస్సలు పట్టించుకోరు. అయితే నిత్యం ఆ పొగ వల్ల ఇబ్బంది పడుతున్న ఆ ప్రాంతంలోని వికలాంగులకాలనీ పరిసర ఆ ప్రాంతంలోని ప్రజలంతా ఈ పొగను కట్టడి చేయాలని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. తమ ఆరోగ్యం పట్ల వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కన్నుల పండుగగా బోనాల వేడుకలు

*గూడూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త*

మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం ముత్యాలమ్మ బోనాల ఉత్సవాలు కన్నుల పండుగగా జరుపుకున్నారు. పవిత్ర శ్రావణ మాసంలో గ్రామాల్లోని ముత్యాలమ్మ దేవతలకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకోవడం అనాదిగా వస్తున్న గ్రామీణ ఆచారం. ఇందులో భాగంగా ఈ సంవత్సరం ఈనెల 5న శ్రావణ మాసం ప్రారంభం కాగా గత బుధవారమే కొన్ని గ్రామాల్లో బోనాల వేడుక జరుపుకున్నారు. కాగా ఆదివారం గూడూరు మండల కేంద్రంతో పాటు మండలంలోని గాజులగట్టు, అయిరాధ్యాపురం, పొనుగోడు, నాయకపల్లి, బొల్లెపెల్లి, కొల్లాపురం, మట్టెవాడ గ్రామాలలో ఈ బోనాల ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. మరికొన్ని గ్రామాల్లో వచ్చే బుధవారం బోనాల పండుగ జరుపుకునేందుకు సిద్ధమ వుతున్నారు. ఆదివారం జరిగిన వేడుకలకు సంబంధించి శనివారం నాటికే ముత్యాలమ్మ తల్లుల ఆలయాలను అన్ని హంగులతో అలంకరించి పెట్టారు.





మండల కేంద్రంలోని చంద్రుగూడెం, గూడూరు, గొల్లగూడెం, వడ్డెరగూడెం ప్రాంతాలలో నాలుగు ముత్యాలమ్మ ఆలయాలు ఉండగా ఆయా ఆవాసప్రాంతాలకు చెందిన కుటుంబాలు బోనాలతో తరలి వెళ్లి తల్లులకు సమర్పించారు. చీరె సారెతో, పసుపు కుంకుమలతో మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల ఊరేగింపుల్లో శివసత్తులు సందడి చేసారు. పూనకాలు, నృత్యాలతో ఊగిపోయారు. తమ విన్యాసాలతో జనాన్ని ఆకట్టుకున్నారు. ఆయా ప్రాంతాలకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, ప్రముఖులు ఈ వేడుకల్లో పాల్గొని తల్లులకు మొక్కుకున్నారు. బోనాల వేడుకల సందర్భంగా ఆలయాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.




## కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు మృతి

*గూడూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త*



మండలంలోని సీతానాగారం గ్రావానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకుడు, మాజీ మార్కెట్ డైరెక్టర్ దీకొండ కృష్ణమూరి (75) ఆదివారం మృతి చెందారు. గత రెండేళ్లగా అనారోగ్యంతో భాధపడ ుతున్న కృష్ణమూర్తి ఆరోగ్య పరిస్థితి విశమించి ఆదివారం మృతి చెందారు. కాగా కాంగ్రెస్‌పార్టీకి చెందిన నాయ ుకులు, మాజీ ప్రజాప్రతినిధులు పలు వురు కృష్ణమూర్తి మృతదేహాన్ని సం దర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంత్యక్రియల సందర్భంగా ఆయన భౌతికకాయంపై కాంగ్రెస్‌జెండా కప్పి ఉంచారు. గ్రామస్తులు, బంధువుల కన్నీటి వీడ్కోలు మధ్య ఆదివారం సాయంత్రం ఆయన అంత్యక్రియలు నిర్వహించారు.

## దుర్గమ్మ గుడిలో బోర్ వేయించిన నాయకుడు

*కేసముద్రం, ఆగస్టు 11, ప్రభాతవార్త*



కేసముద్రం శివారు బ్రహ్మంగారి గుడి తండాలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గమ్మతల్లి గుడి ప్రాంగణంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు తన స్వంత ఖర్చుతో బోరు వేయించి మోటారు ఏర్పాటు చేయించారు. ఇందు కొరకు రూ.50వేలు వెచ్చించారు. ఈమేరకు ఆదివారం ఆలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతన బోరును ప్రారంభించగా బోర్‌వెల్ వేయించినందుకు గాను ఆలయ కమిటి సభ్యులు అల్లం నాగేశ్వర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారుదయాకర్, అల్లం గణేష్, బాలు, సమున్, వీరు, నరేష్, శ్రీను, వెంకన్న, సేవల్, శ్రీను, భీమా, మహేష్, భోజ్య, భద్రు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో గొర్రెలు మృతి

*గూడూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త*



కుక్కలు దాడి చేసి కొరికిన సంఘటనలో గొర్రెలు మృతి చెందిన సంఘటన మండలంలోని బొల్లెపెల్లి గ్రామంలో ఆదివారం జరిగింది. గ్రామంలోని అన్న కొమురమల్లుకు చెందిన గొర్రెల మందపై ఆదివారం ఉదయం ఊర కుక్కలు దాడి చేసాయి. దొడ్డిలో ఉన్న గొర్రెల మందపై పడి కొరికి వేయడంతో నాలుగు గొర్రెలు మృతి చెందిన మరో ఆరు గొర్రెలు గాయపడినట్లు గ్రామస్తులు తెలిపారు. గొర్రెల మృతితో కొమురమల్లుకు రూ. 50వేల వరకు నష్టం వాటిల్లినట్టు ఆయన సోదరుడు అన్న వెంకన్న తెలిపాడు. గ్రామంలో ఉన్న ఊరకుక్కలతో జీవాలకు, ప్రజలకు ప్రమాదం పొంది ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేసారు. వాటి బారి నుండి కాపాడేందుకు అధికారులు ఏదో విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

## జంగాలపల్లిలో తీజ్ వేడుకలు

*గంగారం, ఆగస్టు 11, ప్రభాతవార్త*



మండలంలోని జంగాలపల్లి గ్రామంలో ఆదివారం బంజార తీజ్ పండుగ సంబురాలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. బంజారుల సాంప్రదాయం ప్రకారం తొమ్మిది రోజుల పాటు పూజించిన గోధుమనారుతో ఉన్న తీజ్‌లను చివరిరోజు కార్యక్రమంలో భాగంగా ఆదివారం బయటకు తీసి ఘనంగా ఊరేగించారు. అనంతరం గ్రామ శివారులోని చెరువులో నిమజ్జనం చేసారు. ఈ కార్యక్రమంలో బానోతు రవినాయక్, బోడ శంకర్, మాజీ సరన్పంచ్ ఇస్లావత్ బాలకృష్ణ, బానోతు సుమన్, శివరాం, శివ, సీతారాం, లక్ష్మ, సేవాలాల్, అరుణ్‌కుమార్, చందులాల్, రవి, రవీందర్ పాల్గొన్నారు.

## కేసముద్రంలో బోనాల పండుగ



*కేసముద్రం, ఆగస్టు 11, ప్రభాతవార్త*

కేసముద్రం మండల కేంద్రంలో ఆదివారం బోనాల పండుగ జరుపుకున్నారు. ఈమేరకు గ్రామ శివారులోని ముత్యాలమ్మతల్లి గుడి వద్దకు బోనాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి అమ్మవారికి సమర్పించారు. బోనాల వేడుక సందర్భంగా మాజీ సర్పంచ్ జాటోతు సుజాతహరీష్ ముత్యాలమ్మ తల్లిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కేసముద్రం శివారులో పంటలు బాగా పండాలని, ప్రజలు సుఖశాంతులతో ఉండేలా దీవించాలని అమ్మవారికి మొక్కుకున్నట్లు వారు తెలిపారు.

## మాజీ సర్పంచ్ సంపత్‌గౌడ్‌ను పరామర్శించిన పరామర్శించిన బివిఆర్

*మానకొండూర్,ప్రభాతవార్త :*



మండల పరిధిలోని అన్నారం మాజీ గ్రామ సర్పంచ్ ఆరెల్లి సంపత్‌గౌడ్ తల్లి రామలక్ష్మి ఇటీవల మృతి చెందారు. ఆదివారం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు సంపత్‌గౌడ్‌ను పరామర్శించి సానుభూతి తెలిపారు. అలాగే మేడి పద్మ, ఆంజేనేయులు ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందారు. బాధిత కుటుంబాలకు రామకృష్ణారావు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ రాజనర్సు, మాజీ ఉపసర్పంచ్ ముగాల మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొండూర్ శంకర్, పురం అనిల్‌కుమార్, అరెల్లి తిరుపతి, పురుషోత్తం, మల్లేశంగౌడ్, అరెల్లి అనిల్, పప్పు గాంధీ, సుబ్బు, బబ్లు, సతీష్, అన్నారు.

## బోదకాలు వ్యాధి నివారణకు చికిత్స తీసుకోవాలి

*గంగారం, ఆగస్టు 11, ప్రభాతవార్త*



బోదకాలు వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరు మందులు తీసుకోవాలని జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధీర్‌రెడ్డి, వైద్యాధికారి ప్రత్యూష అన్నారు. మండలంలోని గంగారం, కోమట్లగూడెం పిహెచ్‌సిల పరిధిలో ఆదివారం ప్రత్యేక మెడికల్ క్యాంపులు నిర్వహించారు. ఈ సందర్భంగా బోధకాలు వ్యాధి నివారణ కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈనెల 25 వరకు మండలంలో ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ప్రతి ఒక్కరు మందులు వాడడం వల్ల బోద వ్యాధి రహిత సమాజాన్ని చూడవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో కోమట్లగూడెం పిహెచ్‌సి వైద్యాధికారి వీరన్న, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

చిట్యాల, ఆగస్టు 11, ప్రభాతవార్త



మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నేరేళ్ల సమ్మయ్య తల్లి ఓదమ్మ శనివారం ట్రాక్టర్ ఢీకొని మృతి చెందిన విషయం తెలిసిందే, విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మృతుడి కటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఓదెమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గూట్లో తిరుపతి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పింగిలి జ్యోతి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లకొండ కుమార్, ఓబీసీ మండలాధ్యక్షుడు అల్లకొండ కుమార్, ఓబీసీ మండలాధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడు దేశభక్తి అలవర్చుకోవాలి

**-బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్**

చిట్యాల, ఆగస్టు 11, ప్రభాతవార్త




ప్రతి పౌరుడు దేశభక్తిని అలవర్చుకోవాలని బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం బీజేపైఎం మండల అధ్యక్షుడు మైదం శ్రీకాంత్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ హాజరై మాట్లాడుతూ కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో తిరంగా యాత్ర నిర్వహించం జరిగిందని పేర్కొన్నారు. దేశ స్వాతంత్రాన్ని కోరుతూ ఎంతోమంది నాయకులు, మేధావులు ప్రాణత్యాగం చేయడం వల్ల భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిందని గుర్తు చేశారు. అమరులను స్మరించుకుంటూ, వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. అనంతరం మండలంలోని చల్లగరిగ గ్రామంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని శుద్ధి చేసి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు చెక్క నరసయ్య, గుండా సురేష్, మండల మొగిలి, సదానందం, రాయిని శ్రీనివాస్, కోటేశ్వర్ రెడ్డి, వల్లాల ప్రవీన్, సంపత్, పిట్టల నాగరాజు, గోపగాని రాజు, ప్రభాకర్, వేణు, పాలకుర్తి ప్రశాంత్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విరిగిపడ్డ చెట్లతో వాహనదారులకు తప్పని తిప్పలు

మహాముత్తారం, ఆగస్టు 11, ప్రభాతవార్త

మహాముత్తారం మండలంలోని సింగారం మేడారం రహదారి అయిన కాల్వపల్లి మధ్యలో భారీ వర్షానికి రహదారిపై చెట్లు విరిగి పడ్డాయి. దీనితో మేడారం వెళ్లే భక్తులకు, వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. రోడ్డుపై విరిగి పడిన చెట్లను తొలగించాలని వాహనదారులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

చిట్యాల, ఆగస్టు 11, ప్రభాతవార్త



మండలంలోని నవాబుపేట, గోపాలపురం, అందుకు తండా, గ్రామాలకు చెందిన మృతులు పర్లపల్లి ఓదమ్మ, పైడయ్య, రాజయ్య కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదివారం పరామర్శించి, ఓదార్చారు. వారి వెంట మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, మార్కెట్ కమిటి చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, జిల్లా మండల నాయకులు ముకీరాల మధు వంశీకృష్ణ, చిలుకల రాజు కొమురయ్య, గడ్డం కొమురయ్య, బుర్ర శ్రీనివాస్ గౌడ్, అల్లంకొండ కుమార్, కొసిరెడ్డి రత్నాకర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## ఆటోనగర్ ఏర్పాటుచేయాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయంకు మోటార్ మెకానిక్‌లు వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 11 :



మండల కేంద్రంలో ఆటోనగర్ ఏర్పాటుచేయాలని కోరుతూ మణుగూరు పట్టణ మోటార్‌మెకానిక్‌ల యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ.. ఆటోనగర్ ఏర్పాటు కోసం కృషిచేస్తానని హామీనిచ్చారు.

## ఆపరేటర్ల ప్లేడేలు తగ్గిస్తున్న అధికారులు

**- మణుగూరు ఏరియా టీబీజీకేఎస్**

**బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 11 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని ఆపరేటర్లకు ప్లేడేలు తగ్గిస్తూ అన్యాయం చేస్తున్నారని ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం స్థానిక టీబీజీకేఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. స్వప్రయోజనాలకు కొందరు అధికారులు పెద్దపేట వేస్తూ కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీస్తున్నారన్నారు. ఏరియా అధికారుల వల్లనే ఆదివారం మొదటి, రెండవ షిఫ్టుల్లో ఆపరేటర్లు విధులను బహిష్కరించడం జరిగిందన్నారు. ఆపరేటర్లను విస్మరిస్తే సంస్థ అభ్యున్నతికే పెనుప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. కొత్తగా ఏర్పాటుచేసిన పీకేసీ-2 సైట్ ఆఫీసులో సౌకర్యాలే లేవని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పవన్‌కుమార్, రామాచారి, ఇజ్రాయిల్, నాగేశ్వరరావు, మస్తాన్, రాజ్‌కుమార్, ముఖేష్, శ్రీనివాస్, రమేష్, వినయ్‌కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.




**కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం**

## రేగొండ నూతన ఎస్సైగా సందీప్ కుమార్

రేగొండ, ఆగస్టు 11, ప్రభాతవార్త



రేగొండ నూతన ఎస్సైగా సందీప్ కుమార్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు పనిచేసిన ఎస్సై ఎన్ రవికుమార్ జిల్లా ఎస్పీ కార్యాలయానికి అటాచ్‌గా బదిలీపై వెళ్ళారు. ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించిన ఎస్సై ఎన్ సందీప్ కుమార్ బదిలీపై రేగొండకు వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన సందీప్ కుమార్‌కు పలువురు శాలువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఎస్సై సందీప్ కుమార్ మాట్లాడుతూ మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎప్పటికప్పుడు భద్రత ఏరుపట్లను పర్యవేక్షిస్తానని అన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఎవరినైనా ఉపేక్షించేది లేదని అన్నారు. చట్ట వ్యతిరేక పనులకు ఎవరైనా పాల్పడితే తనకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## కండక్టర్ కటుకు శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థిక సహాయం

కాటారం, ఆగస్టు 11, ప్రభాతవార్త



ఆర్టీసీ కండక్టర్ కటుకు శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యం కారణంచే మరణించగా ఆదివారం ఆర్టీసీ సహచర ఉద్యోగులు సహచర్యం అనుభూతులు గుర్తు చేస్తూ ఆ కుటుంబానికి హృదయపూర్వక మద్దతును అందించడానికి ఏర్పాటు చేసిన నైతిక మరియు ఆర్థిక సహాయాన్ని అందించడానికి అందరి సమిష్టి ప్రయత్నాలకు ఈ సమావేశం ఒక నిదర్శనం అని పేర్కొన్నారు. కమ్యూనిటీ యొక్క ఐక్యత మరియు కరుణకు సాక్ష్యం, ప్రత్యేకించి ఏపీఆర్ఎస్‌జేసీ దౌలత బాద్ 1991ఎస్ఎస్సి బ్యాచ్ గ్రూప్ సభ్యులు, శ్రీనివాస్ కుటుంబానికి రూ. ఒక లక్ష ఎనభై వేల రూపాయలు 1,80,000/- ఆర్థిక సహాయం అందించారు. ఈ చొరవను విజయవంతం చేయడంలో ప్రతి వ్యక్తి యొక్క సహకారం కీలక పాత్ర పోషించింది, వీరి అంకితభావం మరియు నిబద్ధత ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి నిజంగా ఇది ఒక పెద్ద గుర్తింపుగా మర్చిపోలేని సంఘటనగా గుర్తు చేసుకుంటూ ఘనంగా నివాళులార్పిస్తు మనస్పూర్తిగా ఆయన ఆత్మకు శాంతి జరగాలని ఆ భగవంతుని వేడుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కటుకు శ్రీనివాస్ మిత్రులు లక్ష్మన్, లింగన్న ,రఘు, గంగారం, ఆనంద్, రమా కాంత్ మరియు ఎన్ఆర్ఐ మిత్ర బృందం పాల్గొన్నారు.

## మార్కెట్ చైర్‌పర్సన్‌ను సన్మానించిన ఫర్టిలైజర్ షాప్ యజమానులు

చిట్యాల, ఆగస్టు 11, ప్రభాతవార్త



ఇటీవల నూతనంగా ఎన్నికైన చిట్యాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణను స్థానిక ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ యజమానులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పువ్వాటి హరికృష్ణ బుర్ర సదయ్య, రాజు, తిరుపతి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# యువతను చిత్తు చిత్తు చేస్తున్న మత్తు

**-మత్తుకు బానిసవుతున్న యువత**

**-విద్యార్థులు వలస కూలీలు టార్గెట్**

**-చూసిచూడనట్లు వదిలేస్తున్న అధికారులు**

*పరకాల- ప్రభాతవార్త:*

ఒక్క దమ్ము గాల్లో తేలుస్తోంది. ఒక్క సిగిరేట్ ఫుల్ కిక్కు ఇస్తుంది. ఈ అలవాటుతోనే యువత మత్తులోయలో పడిపోతుంది. పక్కదారి పట్టి నిషా మైకంలో తెలిసిపోతుంది. యూత్‌నే టార్గెట్‌గా అక్రమార్కులు గంజాయి ప్యాకెట్లు సరఫరా చేస్తున్నారు. రూ.200కే రేటు పెట్టి మత్తులోకి దింపుతున్నారు. దీంతో మజా కోసం యువత అడ్డదారుల్లో ఎంజాయ్ కోసం గంజాయిని ఆశ్రయిస్తున్నారు. ఈ ప్రమాదకరమైన డేంజర్ ఇప్పుడు పరకాలలో కొత్త పుంతలు తొక్కుతోంది. యువత లక్ష్యంగా అధికారుల కనుసన్నల్లో ఇతర ప్రాంతాల నుంచి గంజాయి సరఫరా అవుతుంది. యువతే లక్ష్యంగా గంజాయి దందా చేస్తున్న పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. దీంతో కొంత మంది యువత గంజాయి వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. గంజాయి దందాతో భారీ లాభాలు పొందవచ్చనే ఉద్దేశంతో కొందరు ఈ వ్యాపారాన్ని దర్జాగా సాగిస్తున్నట్లు తెలుస్తోంది. రోజు ప్రయివేటు వాహనాల్లో సరఫరా చేస్తూ అక్రమంగా సరఫరా చేస్తున్నారు. అధికారులు ఈ వ్యవహారాన్ని చూసి చూడనట్లు వదిలేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**-గంజాయి సిగిరేటు....**

యువత గంజాయి సిగిరెట్లతో జోగుతున్నారు. గంజాయి మత్తులో ఏం జరుగుతుందో తెలియని అయోమయ పరిస్థితులు నెలకొన్నాయి. ఓ వైపు తెలంగాణ పోలీస్ బాస్ గంజాయిపై ఉక్కుపాం మొపాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా... పరకాలలో మాత్రం గంజాయి మత్తు దుమ్ములేపుతోంది. ఈ క్రమంలోనే కొందరు అక్రమార్కులు మైనర్లను టార్గెట్ చేసుకొని వారికి గంజాయి సిగిరేట్లు అలవాటు చేసి అందినంత దండుకుంటున్నారు. గంజాయి మత్తులో జరగరాని ఘోరాలు జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు? అనేది ఇప్పుడు అందరినీ ఆందోళనకు గురి చేస్తున్నది.

**-సిగిరెట్ అడ్డాలు?..**

రాత్రి వేళల్లో తొమ్మిది గంటల తర్వాత యువత గంజాయి సిగిరెట్లు సేవిస్తూ ఎంజాయ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే కొన్ని అడ్డాలను ఎంచుకున్నారు. ఇందులో భాగంగానే ప్రభుత్వం జూనియర్ కళాశాల ఆవరణ, బస్టాండ్ ప్రాంగణం, బంధం రోడ్డు, దామెర చెరువుకట్ట, బీసీ కాలనీ సమీప నిర్మానుష్య ప్రదేశాలు... తదితర ప్రాంతాలలో గంజాయి సిగరేట్లు విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం. పట్టణాలకే పరిమితమైన గంజాయి భూతం నేడు గ్రామాలకు పాకింది. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడుతూ చోరీలకు పాల్పడుతూ, ఇతరులపై దాడులు చేస్తూ ప్రమాదాలకు పాల్పడడం ప్రేమ వ్యవహారాలు తదితర కారణాలే కాకుండా తల్లిదండ్రులను డబ్బులు అడగడం ఇవ్వకపోతే దాడులు చేస్తున్నారని ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. పరకాలతో పాటు పరిసర గ్రామాలలోని కొంత మంది యువత గంజాయి మత్తులో జోగుతున్నారు. గంజాయి మాఫియా ఇంటర్, డిగ్రీ, విద్యార్థులే లక్ష్యంగా కొన్ని గ్రామాలకు, గ్రామశివారుల్లో ఉన్న గుట్టలను అడ్డాగా చేసుకొని వ్యాపారానికి దిగారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. యువకులే మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు కూడా తెలుస్తోంది. రెండు రోజుల క్రితం పరకాల పోలీస్టేషన్ పరిధిలో గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. ఈ సంఘటన పరకాలలో గంజాయి ఏ మేర విక్రయాలు సాగుతున్నాయో అనడానికి నిదర్శనం. కొందరు యువకులు మధ్యం, మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు.




## ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా పొన్నం యువసేన

*ప్రభాతవార్త, ఎల్కతుర్తి:*



ఎల్కతుర్తి మండలం పెంచికలపేట గ్రామంలో ఇటీవల మరణించిన తాళ్లపల్లి సరోజన భర్త తాళ్లపల్లి చంద్రమౌళి పెంచికలపేట గౌడ్ సంఘం అధ్యక్షులు, వారి కుమారుడు తాళ్లపల్లి శ్రీనివాస్‌ను ఆదివారం పొన్నం యువసేన కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ పరామర్శించి చంద్రమౌళి గౌడ్ చిత్రపటానికి పూలామాలతో శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబానికి 50 కిలోల బియ్యంతో పాటు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా తంగళ్ళపల్లి రమేషన మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు సహాయం చేయడంలో ఎంతో తృప్తి ఉందని, ఇటువంటి నిరుపేద కుటుంబాలకు సేవ చేసే భాగ్యం ఆ దేవుడు కల్పించినందుకు ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెంచికల మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి, సామల మల్లారెడ్డి, దాట్ల ప్రవీణ్, తాళ్లపల్లి శ్రీనివాస్, గంజి నరేందర్, ఎడబోయిన కరుణాకర్, రావుల రమేష్, మణికిరణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన

**-రైతు రుణమాఫీ పథకం చారిత్రాత్మకం**

**-బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మహ్మద్ రజాక్**

*పరకాల, ఆగస్టు 11, ప్రభాతవార్త*



కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని ప్రజలు సంతోషపడుతున్నారని పరకాల మండల బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మహ్మద్ రాజక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే రైతుకు బరోసా అని రైతుల సంక్షేమం కోసం ఉచిత విద్యుత్ ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కాని విధంగా రైతు రుణమాఫీ పథకం చారిత్రాత్మకంగా నిలుస్తుందన్నారు. రైతు రుణమాఫీ పథకం అమలు జరుగుతుంటే ప్రతిపక్ష పార్టీలు ఓర్వలేని దుష్ప్రచారాలు చేస్తున్నాయన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్ పథకాలు అమలవుతున్నాయన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు గూడు కల్పించడానికి ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## ఆకులవాడలో అన్నీ సమస్యలే

*పరకాల- ప్రభాతవార్త:*

పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు ఆకులవాడ సమస్యలతో సతమతమవుతోంది. కనీసం సౌకర్యాలు లేవు. మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో గల ఆకులవాడలోని కాలనీకి వెళ్లేందుకు కనీసం రోడ్డు సౌకర్యం కూడా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నడవడానికి వీలు లేకుండా చిన్న చినుకు పడితేనే చిత్తడి అయ్యే విధంగా రోడ్డు ఉండడంతో ఇబ్బందులు పడుతున్నామని అంటున్నారు.పాఠశాలల విద్యార్థులు కూడా పెద్ద పెద్ద బ్యాగులతో బస్సులెక్కేందుకు రోడ్లపై వెళ్తుంటే నడవలేని పరిస్థితి ఉందని వివరించారు. వీటికి తోడు కాలనీలో కుక్కలు సైతం ఎక్కువయ్యాయని తెలిపారు. స్థానిక కౌన్సిలర్ తమ సమస్యలు పరిష్కరించేందుకు ముందుకు రావాలని కోరుతున్నారు. ప్రధాన రోడ్డు నుంచి సీసీ రోడ్డు వేసి రాకపోలకు ఇబ్బందులు లేకుండా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు.

## అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి**

*పరకాల, ఆగస్టు 11, ప్రభాతవార్త*

పోలీసు, ఎక్సైజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి మధ్యం దుకాణాల నిర్వాహకులు మద్యాన్ని ఎంఆర్‌పి ధరల కంటే ఎక్కువ ధరలకు అమ్ముతున్న వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయాలని, గ్రామాల్లో బెల్ట్ షాపుల నివారణకు చర్యలు చేపట్టాలని పరకాల శాసన సభ్యుడు రేవూరి ప్రకాష్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో ఆదివారం పోలీస్, ఎక్సైజ్ అధికారులతో పరకాల శాసన సభ్యుడు రేవూరి ప్రకాష్‌రెడిడ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో బెల్ట్ షాపులు నివారణకు పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. వైన్ షాపు ఇర్వాహకులు మధ్యాన్ని ఎంఆర్‌పి ధరల కంటే ఎక్కువ ధరలకు అముతున్న వారిని వెంటనే గుర్తించి, లైసెన్స్ రద్దు చేసి, కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. నాటుసారాయికి ఉపయోగించే ముడి పదార్థాలైన బెల్లం, పటిక అమ్మేవారిని ముందే గుర్తించి సంబంధిత అధికారుల ముందే బైండోవర్లు చేయాలన్నారు. గ్రామల్లో బెల్ట్ షాపుల నివారణ, నాటుసారాయి తయారు, రవాణా సేవించే ప్రాంతాలను గుర్తించి వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కోరారు. ఇతర రాష్ట్రాల నుంచి బెల్లం, మధ్యం తెచ్చే వారిపై కఠినంగా వ్యవమరించాలని ఆదేశించారు. గంజాయి, మత్తు పదార్థాలు అక్రమంగా మధ్యం సరఫరా చేసే వారిపై, వ్యాపారం చేసే వారిపై రహస్యంగా సమాచారం సేకరించి, పట్టుకొని కేసులు నమోదు చేయాలని మాట్లాడారు. ఈ సమావేశంలో పరకాల సబ్ డివిజన్ పోలీస్, ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.



## ఆదర్శ వివాహాలతోనే సామాజిక పరివర్తన

**వరంగల్ ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

*హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త:*

ఆదర్శ వివాహాలతోనే సమాజంలో సామాజిక పరివర్తన సాధ్యమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం హనుమకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో తెలంగాణ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి-రాజమౌళి కూతురు అపూర్వ- శ్రీధరల ఆదర్శ వివాహం జరిగింది. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి సమక్షంలో నిర్వహించిన ఈ వివాహ కార్యక్రమంలో కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పరస్పరం అవగాహన, గౌరవంతో యువతీ యువకులు కలిసి వివాహ బంధంతో జీవించాలని సూచించారు. పిల్లల సంతోషమే తల్లిదండ్రులకు ముఖ్యమని తాను తన తల్లిదండ్రుల సమ్మతితోనే ఆదర్శ వివాహం చేసుకున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు పశ్య, పద్మ, తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, కలవేణి శంకర్, ఈటి నర్సింహా, జనగామ మహబూబాబాద్ హనుమకొండ, హైదరాబాద్ కరీంనగర్, కొత్తగూడెం ఆదిలాబాద్ జిల్లాల కార్యదర్శులు సిహెచ్ రాజారెడ్డి, బి.విజయసారథి, కర్రె బిక్షపతి, చాయాదేవి, మర్రి వెంకటస్వామి, సాబీర్‌పాషా, ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు ఉజ్జిని రత్నాకర్‌రావు, టి.వెంక్రటాములు, ప్రేమ్, పావని, ప్రముఖ న్యాయవాది ఏరుకొండ జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఇంటా జాతీయ జెండా ఎగురవేయాలి

బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం

**ములుగు, ఆగస్టు 11, ప్రభాతవార్త :** 'స్వతంత్ర దినోత్సవం ఆగస్టు 15వ తేదీని పురస్కరించుకొని ప్రతి ఒక్కరి ఇంటిపై జాతీయ జెండా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజు ప్రతి ఒక్కరు జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ సూచన మేరకు బీజేపీ రాష్ట్ర పిలుపు మేరకు ఆగస్టు 15 న స్వతంత్ర్య దినోత్సవం సందర్భంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమ సన్నాహక సమావేశం బీజేపీ జిల్లా కార్యాలయం ములుగులో సమావేశం నిర్వహించడం జరిగింది. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా 11 వ తేదీ నుండి 14 వ తేదీ వరకు బీజేపీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. బిజెవైఎం ఆధ్వర్యంలో బైక్ రానయలీ నిర్వహించి, మండల, గ్రామ, బూత్ స్థాయిలో కార్యకర్తలు ప్రజలను పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చూసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో




కన్వనర్లు సురేందర్ రవీంద్రాచారి, జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య జవహర్‌లాల్, జినుకల కృష్ణాకర్ రావు, కిసాన్ మోర్చ ఇంచార్జీ ములుగు మండల అధ్యక్షులు గాదం కుమార్, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు రాయంచు నాగరాజు, సూర్యదేవర విశ్వనాథ్, చల్లూరి మహేందర్, గంగిశెట్టి రాజ్ కుమార్, రవి రెడ్డి, ఏరువా పాపిరెడ్డి, మేరుగు కృష్ణమూర్తి, దుగ్గినేని భాను తదితరులు పాల్గొన్నారు.

# మేడారం నిర్లక్ష్య నీడలో ప్రతిపాదనలు ...?

శాశ్వత పనులు ... మీ జాడెక్కడ .. కాగితాల పైనేనా ?

మూడు దఫాలుగా సమీక్షలు నిర్వహించినా గాలికి వదిలిన వైనం

రెండవ దఫా సమీక్షలో మంత్రి సీతక్క సైతం హెచ్చరించెను

ఆచూకిలేని విధంగా అధికారుల ప్రణాళికలు

అధికారులకు అలవాటే కదా ..

జాతర వచ్చాకే ప్రతిపాదనలు పంపడం

**మేడారం, ఆగస్టు 11, ప్రభాతవార్త:** మేడారంపై అధికారుల నిర్లక్ష్యపు నీడలు వీడడటం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. ఆరు నెలల ముందుగానే పనులకు ప్రతిపాదనలు పంపించాలని అప్పుడే నిధులు మంజూరు అవుతాయి. తొందరగా పనులు చేపడతారు. ఆ దిశగా ప్రభుత్వం పదే పదే పురమాయిస్తుంది. జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ రెండు దఫాలుగా మేడారంను సందర్శించిన విషయం తెలిసిందే. శాశ్వత పనులు ఎక్కడెక్కడ చేపట్టాల్సి ఉంది. జాతర ప రిసరాలు, దేవతల గద్దెల చుట్టూ, వనం రోడ్డు ఏరియాలో పర్యటించి గుర్తించారు ఈ పనుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సిందగా ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే బావుండదని హెచ్చరించారు. సమీక్షలో 9 శాఖల అధికారులు తలలు ఊపారు. సమీక్షలో మంత్రి చెప్పిన మాటలను ఈ చెవితో విని ఆ చెవితో వదిలారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికీ ప్రతిపాదనలు కార్యరూపం దాల్చలేదు.

ఒకే ఏరియాలో ఏళ్ల తరబడి ఉంటే దేశ ముదిర్లే .....

ఆయాశాఖల్లో పని చేస్తున్న అధికారులు ఒకే ఏరియాల్లో ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్నారు. ఈ విధంగా ఉంటే దేశ ముదుర్లు అవుతున్నారు. మంత్రి ఆదేశించినా వినపడదు. కలెక్టర్ చెప్పిన మరుసటి రోజు చూద్దాంలే అనే విధంగా వ్యవహరిస్తున్నారు. ప్రతి శాఖలో చాలా కాలంగా పని



చేస్తున్న అధికారులు ఉన్నారు. ఇలాంటి ఆ దేశాలు విని, వినీ ఉన్నారు. తలలో పేలు కొరికిన చందంగా వ్యవహరిస్తున్నారు. ఆదివారం భక్తులు లక్షల్లో వస్తున్నారు. జంపన్నవాగులో ఇటు రెండు, అటు రెండు నల్లాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ గత ఆదివారం ఆదేశించారు. ఏది ఎక్కడ పెట్టకపోయినా వాగులలో స్నానాలు చేసేందుకు భక్తులు ఇబ్బందులు పడుతున్నారు.

కానరారి ఆలయ ఆవరణలో పనులు :

ఆలయ ఆవరణలో కొన్ని పనులు మరమ్మతులు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఆలయ ఈవోతో పాటు పూజారులు సూచించిన విధంగా కొబ్బరికాయలు కొట్టే గిల్ పాడైంది. భక్తులకు తాగునీరు ఏర్పాటు, వర్షం కురిస్తే భక్తులు తడకుండా గద్దెలపై పూర్తిగా బరకాలు వేయించాలన్నారు. ఎండోమెంట్ చేపట్టేవి చిలకలగుట్ట గేటు నుండి గుట్టకు వెళ్లేందుకు దారి ఉండాలన్నారు. ఇప్పటికి ఏ పనులు కార్యరూపం దాల్చలేదు. మళ్లీ వచ్చినా ఇంజనీరింగ్ అధికారులకు చెప్పిన దాఖలాల్లేవు. పనులు చెప్పడమే తప్ప చేసిందేమీ లేదు.

# మంగపేట మండలంలో భోనాలు

కోమటిపల్లిలో ఘనంగా ఊరేగింపు

*మంగపేట ఆగస్టు11, ప్రభాతవార్త*

మంగపేట మండలంలో ఘనంగా శ్రావణమాసం భోనాల పండుగ వైభవంగా మొదలైంది. శ్రావణమాసంలో మొదటి ఆదివారం కావడంతో గ్రామాలల్లో ఉన్న పోషమ్మ, ముత్యాలమ్మ ఆలయాల వద్ద ప్రత్యేకంగా భోనాల పండుగ నిర్వహించారు. ఊరేగింపులు కోలాటాలు, డప్పు చప్పుళ్ళు, నృత్యాలు చేసుకుంటూ ఆలయాల వద్దకు చేరుకుని భక్తులు తీసుకు వచ్చిన భోనాన్ని అమ్మవార్లకు సమర్పించారు.

మంగపేట మండలంలోని కోమటిపల్లి గ్రామంలో గ్రామస్తులంతా కలిసి శ్రావణమాసంలోని ఒక ఆదివారం ఎంతో భక్తి శ్రద్ధలతో భోనాల పండుగను వైభవంగా నిర్వహిస్తారు. అందులో బాగంగానే శ్రావణమాసంలో మొదటి ఆదివారం కావడంతో కోమటిపల్లి గ్రామస్తులు అంతా కలిసి ఘనంగా భోనాల పండుగను నిర్వహించారు. గ్రామంలో ప్రతీ ఇంటి నుండి భోనం తీసుకెళ్ళడం ఆనవాయితీగా వస్తుంది. కోమటిపల్లి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది అదే విదంగా కోమటిపల్లిలో ప్రతీ ఇంటి నుండి ప్రతీ ఒక్కరూ భోన ం ఎత్తుకుని ఊరేగింపుగా తీసుకుని అక్కడ నుండి 3కిలో మీటర్ల దూరంలో ఉన్న ముక్కిడి పోషమ్మ గుడికి బారీగా ర్యాలీతో ఆలయం వద్దకు చేరుకున్నారు. అమ్మవారికి భోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అదే విధంగా మంగపేట మండలంలోని పలు గ్రామాల్లో శ్రావణమాసం భోనాల పండుగను నిర్వహించారు. తెలంగాణాలోని అన్ని పల్లెల్లో పండుగ వాతావణం మొదలైంది. ఈమాసంలో ప్రతీ ఒక్కరూ ఎంతో భక్తి శ్రద్ధలతో భోనాల పండుగను చేయడం ఆనవాయితీగా వస్తుంది.





# ములుగు వార్త

## గట్టమ్మకు తొలి బోనం సమర్పించిన కుమ్మర్ల సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు

చెల్పూరు రాజు దంపతులు



**ములుగు, ఆగస్టు 11, ప్రభాతవార్త :** శ్రావణ మాసం సందర్భంగా గట్టమ్మ తల్లి అమ్మవారికి కుమ్మర్ల సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు చెల్పూరు రాజు కుమార్ తన సతీమణితో కలిసి ఆదివారం తొలి బోనం సమర్పించారు. గట్టమ్మ తల్లికి పసుపు కుంకుమలు సమర్పించి కొబ్బరి కాయ కొట్టి బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపల్లి విజేందర్, జిల్లా కోశాధికారి కొత్తపల్లి బాబురావు, మహిళా అధ్యక్షురాలు వేములపల్లి మళ్లక్క, వేములపల్లి మల్లయ్య పాల్గొన్నారు.

## 18న సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు

*ములుగు, ఆగస్టు 11, ప్రభాతవార్త :*



ఈ నెల 18 వ తేదీన జరిగే సర్ధార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న సందర్భంగా పంచాయతీ రాజ్ శాఖ మంత్రి వర్యులు డా. సీతక్క గౌడ జేఏసీ ఐక్య వేదిక ములుగు జిల్లా అధ్యక్షుడు ముంజాల బిక్షపతి గౌడ్ ఆదివారం కలిసి ఆహ్వానం పలికారు. పాపన్న జయంతి ఉత్సవాలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సన్నాహక సమావేశం ఈ నెల 14న రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో గౌడ జేఏసి సమావేశాలు నిర్వహించనున్నామని, నిర్వహణ కమిటీ వేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గౌడ జేఏసి నాయకులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు ముసినపల్లి కుమార్ గౌడ్, కార్యదర్శి ఒడ రాజు గౌడ్ తదితరులు ఆహ్వాన పత్రిక అందించిన వారిలో ఉన్నారు.

## రామప్పను దర్శించుకున్న ఇంగ్లండ్ దేశస్తులు

*వెంకటాపూర్, ఆగస్టు 11, ప్రభాతవార్త :*



ప్రపంచ ప్రఖ్యాతిగాంచి యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని ఇంగ్లండు దేశానికి చెందిన జూ, జూలి లు ఆదివారం దర్శించుకున్నారు. ఆలయ పూజారి హరీష్ శర్మ దేవుని సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ గైడ్ ద్వారా శిల్ప కళా సంపద గురించి అడిగి తెలుసుకున్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

**- ప్రభుత్వాలు మారుతున్నా విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావడం లేదు**

**- విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దామోదర్‌రెడ్డి**

*నేరేడుచర్ల ఆగష్టు 11 ప్రభాతవార్త*

విశ్రాంత ఉదో ్యగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుంటకండ్ల దామోదర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నేరేడుచర్ల పట్టణంలో నూతనంగా నిరి ్మంచిన విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనాన్ని ప్రారంభించి అనంతరం జరిగిన సమావేశంలో ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నా విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంతోపాటు హెల్త్ కార్డులను మంజూరు విషయం చర్చించడం కోసం మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సి ంహాతో కలిపి ప్రభుత్వం సభ్య కమిటి వేసిందన్నారు. ఇటీవల సమావేశమైన మంత్రులు కేవలం రేషన్ కార్డుల విషయంలో నిర్ణయం తీసుకున్నారే తప్ప విశ్రాంతి ఉద్యోగుల హెల్త్ కార్డుల విషయంలో నిర్ణయం ప్రకటించలేదనా ్నరు. విశ్రాంతి ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న 4 ఇంక్రిమెంట్లు విడుదల చేయాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, 398 వా రికి ప్రత్యేక ఇంక్రిమెంట్లు ఇవ్వాలన్నారు. ఇదే విధంగా విశ్రాంత ఉద్యోగుల 29 సమస్యలు పరిష్కరించడం కోసం ప్రభుత్వానికి నివేదిక అంద జేశామని, ఆ సమస్య ల పరిషా ్కరం కోసం జీఆర్‌ఏ పోరాటం చేస్తుంద న్నారు. జిల్లా వ్యాప్తంగా 10 విశ్రాంత ఉద్యోగుల భవనాల నిర్మాణ పనులు కొనసాగు తున్నాయని, వాటిలో మూడు భవనాల నిర్మాణం పూర్తి కావచ్చా



యని, భవన నిర్మాణం కోసం స్థలం విరాళంగా ఇచ్చిన కొణతం కృష్ణారెడ్డి సంధ్య దంపతులను అభినందించారు. ఈ సమావేశంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ ్య, జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి సుదర్శన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, మున్సి పల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, మున్సి పల్ వైస్ చైర్మన్ అలక సరిత, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, పాలకీడు ఎంపిపి భూక్య గోపాల్, సిపిఐ జిల్లా కమిటి సభ్యుడు ధూళిపాల ధనుంజయనాయుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు బెల్లంకొండ నర్సి ంహారావు, విశ్రాంత ఉద్యోగుల సంఘం నేరేడుచర్ల అధ్యక్షులు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి పోతు గంటి సత్యనారాయణ, సభ్యులు బొడ్డుపల్లి సుందరయ్య, జిలకర రామస్వామి, నిజాల వెంకటరమణారావు, బుచ్చిరెడ్డి, సోమయ్య, దేవయ ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యంగా అభివృద్ధి సాదిద్దాం: ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

*మిర్యాలగూడ, అగస్టు 11 ప్రభాతవార్త*

కులమతాలకతీతంగా ప్రజలు ఐకమత్యంతో జీవిస్తూ మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని మిర్యాలగూడ ఎమ్మెల్యేబత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. నేను నా మిర్యాలగూడ వన మహోత్సవంలో భాగంగా అదివారం మిర్యాలగూడ మండలంఅవంతీపురం ఈద్గా వద్ద జిల్లా కలెక్టర్ సి.నారాయణెడ్డి,ముస్లీం మతపెద్దలతో కలిసి 2500 మొక్కలు నాటారు. కాలుష్య నివారణ, పర్యావరణ సమతుల్యతకు విస్తృత చెట్ల పెంపకాన్ని సామాజిక బాధ్యతా చేపట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ మొక్కలు నాటడంతో పాటు, మొక్కల సంరక్షణపై ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టి సారించాలని, ఉపాధి హామీ పథకం కింద మూడేళ్ల వరకు మొక్కలు నాటి సంరక్షించే అవకాశం ఉందని, ఇందుకు వాచర్లను నియమించుకోవాలని, అంతేకాక సంరక్షణ బాధ్యతలను సైతంమూడేళ్ల వరకు వారే చూస్తారన్నారు. అన్ని గ్రామ పంచాయతీల్లో నీటి ట్యాంకర్లు ఉన్నందున వాటిని వినియో గించు కోవాలని, ఎట్టి పరిస్థితుల్లో మొక్కలు చనిపోకుండా చర్యలు



తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, మిర్యాల గూడ ఎంపిడిఓ శేషరిగిశర్మ, సీనియర్ నాయకులు ధీరావత్ సైల్కాబ్ నాయక్, పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్ జాని, నల్లగొండ క్యాయిన్ చైర్మన్ పోలగాని వెంకటేష్‌గౌడ్, ఎపిఎం కృష్ణ మూర్తి, ఎపిఓ కళావతి, ఎంపిఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డిండి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలి

*చౌటుప్పల్, ఆగస్టు 11 ప్రభాతవార్త*

మునుగోడు-దేవరకొండ నియొజకవర్గాలను సస్యశ్యామలం చేసే డిండి ఎత్తిపోతల పథకాన్ని తక్షణం పూర్తి చేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన చౌటుప్పల్‌లో మాట్లాడుతూ డిండి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలని, ఎస్ఎల్‌బిసి సొరంగం పూర్తికి నిధులు కేటాయించాలన్నారు. డిండి ఎత్తిపోతల పథకం నిర్మాణం పూర్తి చేసి సుమారు 3.61 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలన్నారు. జిఓ నెం. 107 విడుదల చేసి చర్లగూడెం వద్ద అప్పటి సిఎం కేసిఆర్ ఈ పథకాన్ని శంకుస్థాపన చేశారన్నారు. మునుగోడు, దేవరకొండ నియోజవకర్గాలకు సాగునీరు అందించేందుకు సింగరాజుపల్లి, గొట్టిముక్కల, చింతపల్లి, కిష్టారాంపల్లి, చర్లగూడెం, రిజర్వాయర్ల నిర్మాణం జరుగుతున్నాయని, కానీ ఈ పథకాలు నేటికి గత ప్రభుత్వం డిపిఆర్‌ను ఆమోదించలేదన్నారు. పర్యావరణ అనుమతులు సైతం పందలేదన్నారు. దీంతో ఈ ప్రాజెక్టు విషయమై ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొన్నదన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో అంతర్భాగమైన ఎదుల్లా రిజర్వాయర్ నుంచి రోజుకు 0.5 టిఎంసిల చొప్పున 60 రోజుల పాటు 30 టిఎంసిలు నీటిని తీసుకునే విధంగా డిపిఆర్



ఆమోదించాలని, పర్యావరణ అనుమతులు పొందాలని ప్రభుత్వాన్ని కోరారు. డిండి ఎత్తిపోతల పథకం ఎస్ఎల్‌బిసి సొరంగం పూర్తి చేసేందుకు అవ సరమైనన్ని నిధులు కేటాయించాలన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల విషయాన్ని గాలికి వదిలేసిందన్నారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఇటి.నర్సి ంహా, ఏఐటి యుసి జాతీయ నాయకులు ఉజ్జిని రత్నాకర్‌రావు, సిపిఐ మండల కార్య దర్శి పల్లె శేఖర్‌రెడ్డి, పగిళ్ల మోహన్‌రెడ్డి, బద్దుల సుదాకర్ యాదవ్, రొండి నర్సి ంహా, బోయ మంకులు, టంగుటూరి రాములు తదితరులున్నారు.

## వెంకిర్యాలలో ఘనంగా గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో బోనాల వేడుకలు

*బీబీనగర్, ఆగస్టు 11 ప్రభాతవార్త*

బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలోని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగతెప్ప, బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు పూస జహంగీర్, కాంగ్రెస్ నాయకులు చెరుకు అచ్చయ్యగౌడ్, వెల్లంకి హర్షవర్ధన్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాస మల్ల శ్రీనివాస్, కాంగ్రెస్ గ్రామశాఖ అద్య క్షులు ఆరె నర్సి ంహా, వెంకి ర్యాల గ్రామ మాజీ సర్పంచు అరిగె సుదర్శన్, ఇటికాల శంక రయ్య, గౌటి



మల్లికార్జున్, చెరుకు బాలరాజు, గౌటి గణేష్, పాల భాస్కర్, గాయపాక, పొన్న సురేందర్, నాశబోయిన ప్రసాద్, నర్సి ంహా గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ తల్లి బోనాలు

*నల్లగొండ అర్బన్, ప్రభాతవార్త :*



నల్లగొండ పట్టణలోని పాతబస్తీ శ్రీకృష్ణ నగర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ముత్యాలమ్మ తల్లి బోనాలు పండుగ ఆదివారం ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గుండెబోయిన వెంకన్న యాదవ్, వార్డ్ కౌన్సిలర్ ఎడ్ల శ్రీను యాదవ్, యాదవ సంఘం అధ్యక్షుడు జిల్లెల్ల సత్తయ్య యాదవ్, గౌరవ అధ్యక్షులు మద్ది మల్లయ్య, ఎడ్ల నరసింహ, కడారి రాజు, గంగన్న బోయిన లోహిత, కోశాధికారి, ఆవుల ఎంకన్న, ఆవుల పరశురాం, జనగా మల్లేష్, యూత్ అధ్యక్షులు మండల నాగరాజు, తీగల శివ, యాదవ సంఘం, కమిటి సభ్యులు, భక్తులు మహిళలు అధిక సంఖ్యలో బోనాలతో పాల్గొన్నారు.

## సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాలు: ఎమ్మెల్యే

*మిర్యాలగూడ, అగస్టు 11 ప్రభాతవార్త*



తెలంగాణ సంస్కృతికి సంప్రదాయాలకు ప్రతీకగా శ్రావణమాసం బోనాలు నిలు స్తాయని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్)అన్నారు. అది వారం పట్టణంలోని ఈదులగూడెం కాలనీ శ్రీముత్యాలమ్మ పరమేశ్వరి అమ్మ వారి బోనాల మహోత్సవంలో అయన పాల్గొనిప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గ ప్రజలంతా అయురారోగ్యాలు కలిగి పాడిపంటలు సమృ ద్ధిగా విస్తరించాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున హాజరైన మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కలు తీర్చు కున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడునూకల వేణు గోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు బండి యాదగిరిరెడ్డి,ముదిరెడ్డి నర్సిరెడ్డి, చల్లా నాగమ్మ వెంకన్న యాదవ్, కాంగ్రెస్ నాయకులు పుట్టపాక శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

*చిట్యాల రూరల్, ఆగస్టు 11, ప్రభాతవార్త*

చిట్యాల మండలం లోని గుంద్రా ంపల్లి గ్రామంలో చిన్న పాటి వర్షానికి, ఈదురు గాలులకు వెంటనే విద్యుత్ సరఫరా నిలిచి పోతోందని దీంతో గ్రామ స్తులు రాత్రివేళల్లో తీవ్ర



ఇబ్బందులు ఎదు ర్కొంటు న్నారని, అదేవిధంగా గుంద్రాంపల్లిలో ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ బస్సులను ఆపేందుకు రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయించి ప్రయాణీకుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆగ్రామానికి వచ్చిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు ఆగ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నమ్ముల విజయ్‌కుమార్‌గౌడ్ ఆపార్టీ నాయకులు, కార్య కర్తలతో కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే సంబ ంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్ కుమార్‌గౌడ్,నాయకులు బండ కిష్టయ్య, బండ అంజయ్య, దుబ్బ కుమార స్వామి, దోర్నాల రామచంద్రం, చెరుకు స్వామి, గోపగోని నర్సి ంహా, చెరుకు రామలింగం, బుస్సు మధు, అంబాల ప్రవీణ్, అంతటి శ్రీనివాస్, రాచకొండ శ్రీనివాస్, బుస్సు శ్రీనివాస్, కాసర్ల నర్సి ంహా, గోపగోని లింగస్వామి, అన్నెబోయిన రమేష్, నమ్ముల వెంకటేష్, బడే రవి, నక్కెర్తి శ్రీనివాస్, అన్నెబోయిన లక్ష్మయ్య, జిల్లా వెంకటేష్, కురుమర్తి లింగస్వామి, బొడిగె రామకృష్ణ, నమ్ముల లోకేష్, జవాజి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్

**నర్సంపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త**

నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పాలాయి శ్రీనివాస్ ఆదివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆయనతో పాటు వైస్ చైర్మన్,కమిటీ సభ్యుల చేత మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి గుగులోతు రెడ్డి ప్రమాణ స్వీకరం చేయించారు. కమిటీ ఉపాధ్యక్షునిగా శాఖమూరి హరిబాబు, సభ్యులుగా గొల్లు రమేష్, కొల్లూరి మధూకర్, చీర అశోక్, కోరె కుమారస్వామి, హింగె రామారావు, చిలుపూరి జ్యోతి, అజ్మీర దంజ్యా, దక్క శ్రీనివాస్, సలాద్దిన్ అయూబ్‌ఖాన్, గట్టి సారంగపాణి, సామిశెట్టి ప్రభాకర్, బండారి దామోదర్‌లతో పాటు కోఆప్షన్ సభ్యులు ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో మార్కెట్ కమిటీ చైర్మన్‌గా విధులు నిర్వహించిన కాలంలో మార్కెట్ అభివృద్ధికి కృషి చేశానని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో వచ్చే ఐదేండ్లు మార్కెట్ అభివృద్ధి కోసం కృషి చేస్తామని మార్కెట్‌లో అన్ని సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తూ నర్సంపేట మార్కెట్‌ను రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యులు పెండెం రామానంద్, సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్‌లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టణ ప్రముఖులు, వ్యాపార వేత్తలు, శ్రీనివాస్‌ను శాలువాలతో సన్మానించారు.





## బిఆర్ఎస్ పార్టీ గ్రామాధ్యక్షుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

**సంగెం, ఆగస్టు 11, ప్రభాతవార్త**

సంగెం మండల పరిధిలోని తీగరాజుపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ వారి సహోదరుడు బత్తుల బక్కయ్య వీరి మాతృమూర్తి ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదివారం రోజున వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారి కుటుంబం మొదటి నుండి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు అత్యంత సన్నిహితంగానే ఉంటున్నారు. ఇదిలా ఉంటే అనాతి కాలం నుండి సంగెం మండలం అంటేనే దయాకర్‌రావుకు కంచుకోట గా ఉండేది. నేటికి కూడా ఎర్రబెల్లికి వ్యక్తిగతంగా సంగెం మండల ప్రజలకు అత్యంత ప్రీతికరమైన నాయకుడిగా ఉంటున్నాడు. ఇందులో తీగరాజుపల్లి అంటే ఎర్రబెల్లికి ఎనలేని మమకారం నేటికి కొనసాగుతూనే ఉంది. దయాకర్‌రావు తీగరాజుపల్లి గ్రామానికి వచ్చాడంటేనే అన్ని పార్టీల వారు ఎర్రబెల్లిని కలిసి వారి సాదక బాదకాలు చెప్పుకోవడం జరుగుతుంది. దీంతో తక్షణమే ఎర్రబెల్లి స్పందిస్తూ నేను ఉన్నాను అంటూ భరోసా ఇస్తూ వారికి కావాల్సిన పనులు చేసి పెడుతూ ఎర్రబెల్లికి తీగరాజుపల్లి గ్రామ ప్రజలకు విడదీయరాని బందం ఉందని చెప్పవచ్చు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గూడ సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపిపి చొల్లేటి వీరాచారి, మాజీ ఎంపిటిసి నర్సింహస్వామి, నాయకులు ఇటుకాల లక్ష్మణరావు, మాజీ సర్పంచ్ మంగ్యానాయక్, ఇటుకాల రాజేశ్వర్‌రావు, సంగెం మండల తదితర బిఆర్ఎస్ నాయకులు,గ్రామ నాయకులు,కార్యకర్తలు ఆయన వెంట ఉన్నారు.



## అన్నదాతలకు ఆపన్న హస్తం పంట రుణమాఫీ

### మూడు రోజుల్లో మూడో విడుతకు సిద్ధమవుతున్న ప్రభుత్వం

### రైతు నేస్తంగా మారిన రేవంత్ సర్కారు

### హర్షం వ్యక్తం చేస్తున్న కర్షకులు



**హన్మకొండజిల్లాబ్యూరో-ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర రైతంగానికి ఇచ్చిన మాట తప్పని రేవంత్ సర్కార్ మరో మూడు రోజుల్లో రూపాయలు రెండు లక్షల పంట రుణమాఫీ నిధుల విడుదలకు కసరత్తు చేస్తోంది. ఆగస్టు 15లోపు రూపాయలు రెండు లక్షల రుణమాఫీని మూడో విడుతగా నిధులు విడుదల చేసి అన్నదాతలకు ఆపన్న హస్తాన్ని అందించడంలో రేవంత్ సర్కార్ సక్సెస్ అయిందని చెప్పవచ్చు. రైతే రాజు, వ్యవసాయాన్ని దండుగా అనుకోవద్దు పండుగలా భావించాలనే కర్షకుల కన్నీరు తుడువడానికి హస్తం పార్టీ ఎన్నికల మ్యానిఫేస్టోలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు నేపథ్యంలో పంట రుణమాఫిపై సీఎం రేవంత్ క్యాబినేట్ రైతులకు ఇచ్చిన మాట కోసం మూడు విడుతల్లో రుణమాఫీ చేస్తామని చెప్పిన సర్కార్ మరో మూడు రోజుల్లో తెలంగాణ రాష్ట్ర రైతుల ఖాతాల్లో నేరుగా రూపాయలు రెండు లక్షల అప్పును మాఫీ చేస్తుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దశల వారిగా హామీలను నెరవేరుస్తూనే తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ సర్కార్ చేరువ అవుతుందని ప్రతిపక్షాల నోరు మూయించడానికి తెలంగాణ రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయినప్పటికి ఇచ్చిన వాగ్ధానాలను నెరవేరుస్తుండటంతో తెలంగాణ ప్రజల మద్దతు మరింత పెరుగుతోంది. సీఎం రేవంత్‌రెడ్డి హామీలను నెరవేరుస్తుండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## తల్లికి అండగా.. అన్నకు ఆసరాగా చెల్లెళ్లు..!

### ఉదయం ఆస్పత్రిలో నర్సుగా..

### సాయంత్రం జొన్నరొట్టెల తయారీలో



**జనగామ టౌన్, ఆగస్టు 11 ప్రభాతవార్త :**

అసలే పేద కుటుంబం, కాయకష్టం చేసుకుని ఉన్నదానిలో ముగ్గురు పిల్లలతో కలిసి సంతోషంగా ఉంటున్న ఆ కుటుంబంలో కరోనా మహమ్మారి విషాదం నెలకొల్పింది. ఇంటి యజమాని ని కరోనా కబలించడంతో ఇంటి పెద్దదిక్కును కోల్పోయిన ఆ కుటుంబ భారం తల్లిపై పడింది. దీంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న కుటుంబ సభ్యులలో తల్లితోపాటు కుమారుడు రెక్కలకష్టాన్ని నమ్ముకొని పనులు చేస్తుండగా వారికి మేముసైతం మీకు ఆసరాగా ఉంటామని ఇద్దరు కుమార్తెలు కూడా పనులు చేస్తు ఆదర్శంగా నిలుస్తున్నారు. జనగామ మండలం ఎర్రగొల్లపహాడ్‌కుచెందిన చైత్య-భూలమ్మ దంపతులకు కుమారుడు దేవేందర్, ఇద్దరు కుమార్తెలు అంజలి, అనిత ఉన్నారు. వారికి గ్రామంలో 20గుంటల భూమితోపాటు కూలీ పనులు చేస్తూ జీవనోపాధి పొందేవారు. కాగా, కరోనా మహమ్మారి వల్ల ఇంటి పెద్దదిక్కు చైత్య మరణించడంతో కుటుంబ భారం భూలమ్మపైనే పడింది. కూలీ పనులు చేస్తూ భూలమ్మ కుమారుడు, ఇద్దరు కుమార్తెలను ఇంటర్ వరకు చదివించింది. కాగా, ఉపాధికోసం ఏడాదిక్రితం జనగామ జిల్లాకేంద్రానికి చేరుకున్న భూలమ్మ కుటుంబ సభ్యులు నెహ్రూపార్కు ఏరియాలోనే నివాసం ఉంటూ అక్కడే జొన్నరొట్టెలను తయారుచేస్తూ జీవనోపాధి పొందుతున్నారు. ప్రతీ రోజు సాయంత్రం భూలమ్మ జొన్నరొట్టెలు తయారుచేసి విక్రయించుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటోంది. కాగా, కుమారుడు దేవేందర్ ఓ ప్రైవేటు ఆప్టికల్ ఫైబర్ కేబుల్ కంపెనీలో పనిచేస్తు కుటుంబానికి చేదోడుగా ఉంటుండగా మేముసైతం మీకు అండగా ఉంటామని కుమార్తెలు ఇద్దరు అంజలి, అనిత ఓప్రైవేటు ఆస్పత్రిలో నర్సులుగా పనిచేస్తూ సాయంత్రం నుంచి రాత్రి వరకు తల్లికి ఆసరాగా ఉంటూ జొన్నెరొట్టెలు తయారీలో పనిచేస్తున్నారు. తల్లికి, అన్నకు ఆసరాగా నిలిచిన ఇద్దరు చెల్లెళ్ల పనితీరుపట్ల పలువురు అభినందనలు తెలియచేస్తున్నారు.




## ఆదర్శ వివాహాలతోనే సామాజిక పరివర్తన

### వరంగల్ ఎంపి కియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

### ఆదర్శ వివాహాలను తల్లిదండ్రులు ప్రోత్సహించాలి

### సీపీఐ నేతలు చాడ వెంకట్‌రెడ్డి కూనంనేని సాంబశివరావు



**హనుమకొండ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :**

ఆదర్శ వివాహాలతోనే సమాజంలో సామాజిక పరివర్తన సాధ్యమని వరంగల్‌పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య,మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం హనుమకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో తెలంగాణ మహిళా సమాఖ్యరాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి - రాజమౌళి కూతురు అపూర్వ - శ్రీధర్‌ల ఆదర్శవివాహం జరిగింది. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి సమక్షంలో నిర్వహించిన ఈ వివాహ కార్యక్రమంలో కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పరస్పరం అవగాహన, గౌరవంతో యువతీ యువకులు కలిసి వివాహ బంధంతో జీవించాలని సూచించారు. పిల్లల సంతోషమే తల్లిదండ్రులకు ముఖ్యం అని, తాను తన తల్లిదండ్రుల సమ్మతితోనే ఆదర్శ వివాహం చేసుకున్నానని చెప్పారు. పెండ్లి ఎంత గొప్పగా జరిగిందనేనది ముఖ్యం కాదని, వారు జీవితంలో ఎంత సఖ్యతతో కలిసి ముందుకు సాగుతున్నారనేదే ముఖ్యమని అన్నారు. మాజీ ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఆదర్శ వివాహాలు ఆదర్శంగా జీవించడానికి దారితీయాలని సూచించారు. తన ముగ్గురు కూతర్లలో ఇద్దరు తమక్లాస్‌మేట్స్‌నే వివాహం చేసుకొన్నారని చెప్పారు. కులాంతర, మతాంతర ఆదర్శ వివాహాలను ప్రోత్సహించాలని, కులాలకు, మతాలకు అతీతంగా ముందుకు సాగినప్పుడే సమాజంలో ప్రశాంతత సాధ్యమని అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ వివాహ వ్యవస్థమనం ఏర్పాటు చేసుకాన్నదేనని, ఆదర్శ వివాహాలను తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అన్నారు. మహిళా సమాఖ్యనాయకురాలిగా నేదునూరి జ్యోతి తన కూతురుకు ఆదర్శ వివాహం చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమేమల్యే కేఆర్ నాగరాజు, సిపిఐ జాతీమ సమితి సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పశ్య పద్మ, తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, కలవేణ శంకర్, ఈటి నర్సింహా, జనగామ, మహబూబాబాద్, హనుమకొండ హైదరాబాద్, కరీంనగర్, కొత్తగూడెం, ఆదిలాబాద్ జిల్లాల కార్యదర్శులు సీహెచ్. రాజా రెడ్డి, బి. విజయ సారథి, కర్రె బిక్షపతి, చాయాదేవి, మర్రి వెంకటస్వామి, సాబీర్ పాషా, ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు, ఉజ్జిని రత్నాకర్‌రావు, టి.వెంకట్రాములు, ప్రేమ్‌పావని, ప్రముఖ న్యాయవాది ఏరుకొండ జయశంకర్ పాల్గొన్నారు.

## ఆత్మీయుడిలా అందరికీ అండగ ఉంటా

### మాజీ ఎమ్మెల్యే నన్నపునేని

**పోచమ్మ మైదాన్ కార్పోరేషన్, ఆగస్టు 11, ప్రభాతవార్త :**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ మైనారిటీ నాయకుడు ఫెరోజ్ తండ్రి ఇటీవల అనారోగ్యానికి చెందిన బండి కోటి తల్లి బండి మాల్లికాంబ ఇటీవల మరణించగా ఆదివారం స్వయంగా నన్నపునేని వారి నివాసాలకు వెల్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించి ఎల్లప్పుడు మీ అందిరికీ ఆత్మీయుడిలా అండగా ఉంటానని తెలిపిన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్.



## నూతన రెవిన్యూ ఆర్ఓఆర్ 2024 ముసాయిదా బిల్లుపై చర్చ విజయవంతం

**కొత్త ఆర్ఓఆర్ 24 చట్టంతో రైతుకు మరింత మే**

**ముఖ్య అతిథిలుగా డిప్యూటి కలెక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు లచ్చిరెడ్డి రామకృష్ణ**

**కొత్త ఆర్ఓఆర్ చట్ట రూపకల్పనతో రైతులకు సంపూర్ణ హక్కులు**

**వరంగల్ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ మహ్మద్ ఇక్బాల్**

**పోచమ్మ మైదాన్ కార్పోరేషన్, ప్రభాతవార్త :** వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో తెలంగాణ తహసీల్దార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెవెన్యూ ముసాయిదా బిల్లు 2024 పై చర్చా కార్యాక్రమం నిర్వహించడం జరిగింది. ఈ చర్చా కార్యాక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు లచ్చిరెడ్డి రామకృష్ణ, టిజిటిఏ జనరల్ సెక్రెటరీ పాక రమేష్ సెక్రెటరీ జనరల్ ఫుల్ సింగ్ వరంగల్ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఇక్బాల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ విక్రమ్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం విజయవతంగా జరిగింది. ఈ చర్చల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా, వరంగల్ హనుమకొండ, భూపాలపల్లి, మహబూబాబాద్, జనగాం జిల్లా నుంచి వీఆర్ఏ నుండి డిప్యూటీ కలెక్టర్ వరకు అందరూ రెవెన్యూ ఉద్యోగులు పాల్గొని నూతన రెవెన్యూ చట్టం 2024లోని క్రింద పేర్కొన్న ప్రధాన అంశాలను గురించి కులంకషంగా చర్చించడం జరిగింది.

**చర్చించబడిన ప్రధాన అంశాలు :**

1. రాజ్యాంగ తరహాలో కొత్త ఆర్ఓఆర్ చట్టం రూపకల్పన - స్వాధీనంలో భూమి, చేతిలో పట్టా, రికార్డులో పేరు ఈ మూడు ఉన్నప్పుడే ఏ రైతుకైనా సంపూర్ణ హక్కులు దక్కుతాయని ఈ మూడు కొత్త ఆర్వో ఆర్ చట్టంలో ఉన్నాయి.
2. కొత్త చట్టంతోనే రైతులకు సేవలు చేరువ రెవెన్యూ వ్యవస్థ బలోపేతం - మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రూల్స్ ని మార్చుకునే వెసులుబాటు ఈ చట్టంలో ఉంది. అదేవిధంగా గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించనున్నారు.
3. రైతులు కోర్టులను ఆశ్రయించాల్సిన అవసరం ఉండదు - కొత్త చట్టం ప్రకారం రైతులకు రెవెన్యూ సేవలు అందుబాటులో ఉండనున్నాయని ఇకపైన వారు కోర్టు మెట్లు ఎక్కాల్సిన అవసరం లేదని అదేవిధంగా కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌రమేష్ ఆదర్శలా కాలేజ్ ప్రిన్సిపల్, విద్యాసాగర్ అదేవిధంగా పొట్లపల్లి రవీందర్ ఆర్టిఐ ఆక్టివిస్ట్ రిటైర్డ్ తహసీల్దార్లతోపాటు డిప్యూటీ కలెక్టర్లు పాల్గొని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గత బిల్లులో కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి రెవెన్యూ చట్టం ప్రకారం సామాన్య రైతులకు తహసీల్దార్, ఆర్డీవో అలాగే జాయింట్ కలెక్టర్ పరిధిలోగాని సమ్యలు పరిష్కారం కావడం లేదని ఇందుకు కారణం గత ప్రభుత్వం రెవెన్యూ కోర్టులను రద్దు చేయడం వలన అప్పీలు చేసుకోవడానికి వీలు లేకసామాన్యరైతులు కూడా హైదారాబాద్ సిసిఎల్ఏ కార్యాలయం వరకు పోయే పరిస్థితి ఏర్పడింద. కోర్టుల ద్వారానే ఇట్టి సమస్యలను పరిష్కరించే అవకాశం ఉండటంతోరైతులు ఎంతో మంది నష్టపోయారని వారు పేర్కొన్నారు.

వరంగల్ మండల ఎమ్మార్వో ఎండి ఇక్బాల్ మాట్లాడుతూ : 18 రాష్ట్రాలల ఉన్నటువంటి రెవెన్యూ చట్టాలను సమగ్రంగా చదివి, సమగ్రంగా పరిశీలించి మరి నూతన రెవెన్యూ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. అంతేకాకుండా రూతులకు చాలా ఫ్రెండ్లీగా ఉంటుందని రైతులకు మేలు చేసే చట్టంగా ఉండబోతోందని జనరల్ సెక్రెటరీ టి.జిటిఏ రమేష్ పాక అన్నారు.








## వైభవంగా వారాహి లక్ష్మి సిల్క్స్ ప్రారంభం

**ముఖ్యఅతిథిగా ప్రముఖ సినీ దర్శకులు, రచయిత సందీప్ రెడ్డి**



**పోచమ్మ మైదాన్ కార్పోరేషన్, ఆగష్టు 11, ప్రభాతవార్త :** వస్త్ర ప్రపంచంలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన కాసం పున్నం వారి ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్ నగరంలోని బట్టల బజార్ ఎస్‌వీఎన్‌రోడ్‌లో నూతన వారాహి లక్ష్మి సిల్క్స్ వస్త్రాలయం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ సినీ దర్శకులు, రచయిత వంగ సందీప్ రెడ్డి చేతుల మీదుగా నూతన వస్త్ర వ్యాపారాన్ని రిబ్బన్ కటిచేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వస్త్ర ప్రియులకు అనుగుణంగా వినియోగదారులకు నాణ్యమైన వస్త్రాలు సరసమైన ధరల్లో అందించాలని హైదరాబాద్ తర్వాత అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ నగరంలో నేటి ఫ్యాషన్ ప్రపంచానికి అనుగుణంగా ప్రతి ఒక్క వినియోగదారులకు మహిళలు, పురుషుల నుంచి పిల్లలకు నచ్చే విధంగా అన్ని రకాల డిజైన్స్, ఫ్యాషన్స్ విక్రయించాలని కోరారు. వారాహి లక్ష్మి సిల్క్స్ అభివృద్ధి చెంది ఇలాంటివి భవిష్యత్తులో మరిన్ని షాపింగ్ మాల్స్ ఏర్పాటు కావాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో భాగంగా వారాహి లక్ష్మి శిల్క్స్ నిర్వాహకులు కాసం పున్న, గుండా శ్రీకాంత్, అల్లాడి నవనీత్ కలిసి ప్రముఖ సినీ దర్శకులు సందీప్‌రెడ్డికి పుష్పగుచ్చాలు అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## ఏసీపి కూతురు వివాహానికి హాజరైన కేంద్ర మంత్రి బండి సంజయ్

**వరంగల్ క్రైమ్, ఆగష్టు 11, ప్రభాతవార్త :** హనుమకొండ జిల్లా రాంపూర్‌లోని శ్రీ సత్యసాయి కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన హుజరాబాద్ ఎసిపి శ్రీ శ్రీనివాస్ జి కుమార్తె వివాహమహోత్సవానికి హాజరై నూతన వధూవు వరులను ఆశీర్వదించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపి బండి, సంజయ్ కుమార్, బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షులురాలు శ్రీమతిరావు పద్మారెడ్డి మరియు రాష్ట్ర, జిల్లా బిజెపి నాయకులు కార్యకర్తలు.



## పోచమ్మతల్లి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**పోచమ్మ మైదాన్ కార్పోరేషన్, ఆగష్టు 11, ప్రభాతవార్త :** వరంగల్ నగరం పోచమ్మ మైదాన్‌లోని ప్రాచీన ప్రసిద్దిగాంచిన పోచమ్మతల్లి ఆలయంలో శ్రావణమాసంలో కుమ్మరులు మొదట బోనాల పండగ అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఈకార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ అందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే నరేందర్‌కు ఆలయ కమిటీ సభ్యులు శాలువాతోసత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆకారపు మోహన్, మోడెం ప్రవీణ్, వంశీ, శ్రీధర్ దేవస్థానం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్‌లో సీజిహెచ్‌ఎస్ సేవలు పున: ప్రారంభం

**వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త :** వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం సిజిహెచ్‌ఎస్ వెల్నెస్ సెంటర్ పునం ప్రారంభమైంది వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గం స్థాయి సీజీహెచ్‌ఎస్ వెల్నెస్ సెంటర్ మంజూరు కొరకు పార్లమెంట్ లో కృషి చేశ సాధించిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా॥ కడియం కావ్యను హనుమకొండ కనకదుర్గ కాలనీలోని వారి నివాసంలో సీజీహెచ్‌ఎస్ పెన్షనర్ అసోసియేషన్ సభ్యులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్ది కాలంగా ఎవరూ సాధించని ఘనతను కడియం కావ్యను సాధించి కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు, వారి కుటుంబాలకు పెన్షనర్లకు అండగా నిలిచారని ఆనందం వ్యక్తం చేశారు. ఎంపీ గారి ప్రత్యేకత చొరవతో వరంగల్‌లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య సేవల విస్తరణ కోసం వెల్నెస్ సెంటర్ సాధ్యమైందని అన్నారు. వరంగల్ పరిధిలో ఉన్నటువంటి 54 ప్రధాన పట్టణాల్లో ఉన్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు వారి కుటుంబాలకు ఆరోగ్య సేవలో సదుపాయాల అందించడానికి ఈ వెల్నెస్ సెంటర్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డా॥ కడియం కావ్య గారిని శాలువాతో సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు.

ఈకార్యక్రమంలో పెన్షనర్ చీఫ్ అడ్వైజర్ చాడ జైహింద్ రెడ్డి, అధ్యక్షులు సదానందం, మరియు సభ్యులు సారయ్య, లింగారెడ్డి, వెంకటస్వామి, సాంబశివుడు, ఆంజనేయులు, ప్రభాకర్, మహేందర్ తదితరులు ఉన్నారు.



## హోటల్ యజమానులు నిబంధనలు పాటించాలి

**సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి**

**ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం:ఎస్ఐ తాజుద్దీన్**



**ఏటూర్‌నాగారం, ఆగష్టు 11, ప్రభాతవార్త:** ఏటూర్‌నాగారం మండలంలోని హోటల్స్ అండ్ రెస్టారెంట్ల యజమానులు కచ్చితంగా ఫుడ్ సేఫ్టీ స్టాండర్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సూచించిన నిబంధనలు పాటించాలని, ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని స్థానిక ఎస్ఐ తాజుద్దీన్ సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని రామాలయ ఆవరణలో హోటల్స్ అండ్ రెస్టారెంట్ల యజమానులకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ తాజుద్దీన్ మాట్లాడుతూ తమ తమ వ్యాపారాల సముదాయాల ముందు ప్రతి ఒక యజమాని సీసీ కెమెరా ఏర్పాటు చేసుకోవాలని, ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని అన్నారు. హోటల్స్‌లో ఎవరైనా దొంగతనానికి పాల్పడితే గుర్తించడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. వంట నూనెని రీ సైక్లింగ్ చేస్తున్నారని, వంట మాస్టర్లు కూడా సరైన శుభ్రత పాటించకపోవడాన్ని గమనించామన్నారు. అధిక మోతాదుల్లో మసాల వాడకం చేస్తున్నారని, ఆహార తయారీ ఉత్పత్తి విక్రయదారులు చట్టానికి లోబడి వ్యాపారాలు చేయాల్సి ఉంటుందన్నారు. చాలా మంది వ్యాపార నిబంధనలు పాటించడంలేదని ప్రజల ఆరోగ్యానికి ముప్పు తెచ్చేలా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఆహార భద్రత అమలులో భాగంగా ఉత్పత్తి దారులు లైసెన్స్ రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలన్నారు. నాణ్యత లేని ఆహారంను వినియోగదారులకు అందిస్తే ప్రజలు తమకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కుళ్లిన చికెన్, రొయ్యలు, చేపలు లాభాపేక్షతో నిల్వ మాంసాన్ని విక్రయించరాదన్నారు. తీసుకునే డబ్బుకు న్యాయంగా మాంసాహార భోజనాన్ని అందించాలన్నారు. రోజుల తరబడి నిల్వ ఉన్న మాంసాలను తయారు చేసి విక్రయిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ తాజుద్దీన్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్, హోటల్స్, రెస్టారెంట్ల యజమానులు పాల్గొన్నారు.

## బీమాపై డ్వాక్రా మహిళలకు అవగాహన సదస్సు

బచ్చన్నపేట, ఆగస్టు 11 (ప్రభాతవార్త) :



మహిళా సంఘాలకు రుణాలిస్తూ ఆర్థికంగా సాధికారత సాధించేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తూనే నారీమణుల కోసం బీమా పథకాన్ని అమల్లోకి తెచ్చింది. ఉచితంగా రుణబీమా, ప్రమాద బీమా కల్పిస్తోంది. సంఘంలో రుణంపొందిన మహిళ అనుకోకుండా మరణిస్తే కుటుంబ సభ్యులపై ఆర్థికభారం పడకుండా బీమా ఆదుకుంటుంది. స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు స్త్రీనిధి ద్వారా ఒకటి, బ్యాంకు లింకేజీ ద్వారా మరొకటి బీమా పథకాలున్నాయి. వీటిని 18నుంచి 60ఏళ్ల లోపు వారికి అమలుచేస్తారు. ప్రభుత్వమే సంబంధిత ప్రీమియం డబ్బులు చెల్లిస్తుంది. సంఘంలో సభ్యురాలైతే ఈ బీమా పథకానికి అర్హులు. మహిళ చనిపోతే కుటుంబ సభ్యులు తగిన ఆధారాలను సంబంధిత కార్యాలయంలో సమర్పిస్తే రూ.10లక్షలు అందిస్తారు. యాభైశాతం వైకల్యమైతే రూ.5లక్షలు ఇస్తారు. నూతనంగా ఎలాంటి ధ్రువపత్రాలు అందించాల్సిన అవసరం లేదు. పొదుపు మొత్తం క్రమం తప్పకుండా చెల్లించి ఉండాలి. డ్వాక్రా మహిళా సంఘాల గ్రూపు సభ్యులకు ఇదొక వరంలా ఉపయోగపడుతుందని డీఆర్‌డీఏ అధికారులు వెల్లడించారు.

## పోలీసు వారి కళాబృందం

చిల్పూరు, ఆగస్టు 11 (ప్రభాతవార్త) :



మండలంలోని లింగంపల్లి గ్రామంలో ఆదివారం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పోలీస్ కళాబృందంచే ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఎస్ఐ సిరిపురం నవీన్‌కుమార్ తెలిపారు. ఈసందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎస్ఐ నవీన్‌కుమార్ మాట్లాడుతూ మూఢనమ్మకాలు నమ్మవద్దని, యువత గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. అలాగే ఏదైనా హాని జరిగినప్పుడు వందకు డయల్‌చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ జయకుమార్, కానిస్టేబుల్ యాదగిరి, మాజీ సర్పంచ్ ఏదునూరి రవీందర్, కందకోల బాలరాజు ప్రజలు పాల్గొన్నారు.

## 31వరకు అంబేద్కర్ డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశ గడువు

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 11 (ప్రభాతవార్త) :

డా.బీఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ, పీజీ కోర్సులు, బీఎల్ఐసి, ఎమ్మెల్యేసి, పీజీ డిప్లమో, పలు సర్టిఫికెట్ కోర్సుల్లో 2024-25విద్యాసంవత్సరం ప్రవేశాలకు ఈనెల 31చివరి తేదీ అని విశ్వవిద్యాలయం ప్రాంతీయ సంచాలకులు, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.సుంకరి జ్యోతి తెలిపారు. ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పైన పేర్కొన్న కోర్సుల్లో రాష్ట్రంలోని స్టడీ సెంటర్లలో చేరడానికి విద్యార్హతలు, ఫీజు, కోర్సులు వివరాలను వెల్లడించారు.



## ఎమ్మెల్యేను కలిసిన శ్రీపతిపల్లి గ్రామప్రజలు

చిల్పూరు, ఆగస్టు 11 (ప్రభాతవార్త) :



మండలంలోని శ్రీపతిపల్లి గ్రామ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కడియం శ్రీహరిని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి గ్రామ సమస్యలు వివరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సానుకూలంగా స్పందించి శ్రీపతిపల్లి గ్రామాభివృద్ధికి తన పూర్తిసహకారం ఉంటుందన్నారు. గ్రామంలో ఏసమస్య ఉన్నా తన దృష్టికి తీసుకవస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. సోషల్‌మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని, గ్రామాభివృద్ధి చేసే దిశగా ముందుకు వెళ్లదామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు గడ్డమీది సురేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బైరి సత్యనారాయణ, కేశిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, మాలోతురాజు, రంగురమేష్, మోతె మహేష్, నీల కర్ణాకర్, నాగరాజు, గడ్డం సిద్దయ్య, కొయ్యడ రందాస్, వెంకన్న, సాంబరాజు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహేష్‌ను పరామర్శించిన బీజేపీ నాయకులు

పాలకుర్తి ఆగస్టు 11 (ప్రభాతవార్త) :



మండలంలోని చెన్నూరు గ్రామానికి చెందిన చిన్ననాటి స్నేహితుడు మూల మహేష్ తల్లి లీల మృతిచెందగా విషయం తెలుసుకున్న బీజేపీ మండలఅధ్యక్షుడు దుంపల సంపత్, మండల ఉపాధ్యక్షులు కమ్మగాని నాగేష్‌గౌడ్, కమ్మగాని శ్రీనివాస్‌గౌడ్ పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు పాల్గొన్నారు.

## మాజీ జడ్పీటీసీ జన్మదిన వేడుకలు

పాలకుర్తి, ఆగస్టు 11 (ప్రభాతవార్త) :



పాలకుర్తి మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని మాఇల్లు అనాథ ఆశ్రమంలో శ్రీనివాసరావు జన్మదినం సందర్భంగా అనాథ పిల్లలకు ఆర్థికసాయంతోపాటు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మా ఇల్లు ఆశ్రమ నిర్వాహకులు మలిదశ తెలంగాణ ఉద్యమానికి ముగ్గుపోసిన వాళ్లలో ఒకరైన గాదె ఇన్నారెడ్డి తన జన్మదినం సందర్భంగా కలిసినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ పిల్లల మధ్య జన్మదిన వేడుకలు నిర్వహించినందుకు సంతోషం వ్యక్తంచేశారు. మలిదశ ఉద్యమంలో కలిసి పనిచేసిన గత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో మాచర్ల ఎల్లయ్య, దొంతమల్లు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల పండుగ

అశ్వాపురం,ఆగస్టు10,(ప్రభాతవార్త).

మండలంలోని మొండికుంట మల్లెలమడుగు రామచంద్రాపురం ఆనందాపురం మిట్టగూడెం జగ్గారం గ్రామాలలో మహిళలు ఆదివారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామదేవతలైన బొడ్రాయి ముత్యాలమ్మకు మొక్కులు చెల్లించుకొని బోనాలు సమర్పించారు.గ్రామాలు పాడిపంటలతో తులతూగాలని ప్రజలు కుటుంబసభ్యులు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ మొక్కులు చెల్లించుకున్నారు.ఈ వేడుకలలో మహిళలు చిన్నారులు గ్రామస్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## నేడు కేయూలో గ్రంథాలయ దినోత్సవం

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 11 (ప్రభాతవార్త) :

గ్రంథాలయ పితామహుడు డా.ఎస్.ఆర్.రంగనాథన్ 132వ జయంతి సందర్భంగా సోమవారం మధ్యాహ్నం 3గంటలకు కేయూ గ్రంథాలయంలో లైబ్రేరియన్స్‌డే నిర్వహిస్తున్నట్లు కేయూ లైబ్రరీ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి.కృష్ణమాచార్య తెలిపారు. తెలంగాణ గ్రంథాలయ సంస్థ వరంగల్ శాఖ, కేయూ కేంద్ర గ్రంథాలయం లైబ్రరీ సైన్స్ డిపార్ట్‌మెంట్‌తో సంయుక్తంగా నిర్వహించే కార్యక్రమానికి రిజిస్ట్రార్ ప్రొ.పి.మల్లారెడ్డి ముఖ్య అతిథిగా గ్రంథాలయ మెంబర్ ఇన్‌చార్జి ప్రొ.షమిత గ్రంథాలయ విభాగాధిపతి డా.రాధిక రాణి అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. గ్రంథాలయ విశ్రాంతాచార్యులు కె.రమణయ్య కీలకోపన్యాసం చేశారు. ఈసందర్భంగా ఎంఎల్ఐసీ కోర్సులో మొదటి ర్యాంకు విద్యార్థికి బంగారు పతకం ప్రధానం, ఉత్తమ లైబ్రేరియన్‌కు సన్మానం, ఉత్తమ చదువరికి అవార్డులతో సన్మానించనున్నట్లు తెలిపారు. గ్రంథాలయ కోర్సు విద్యార్థులు, ఉద్యోగులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## ప్రతి రైతుకు తిరిగి రుణాలు ఇవ్వాలి

**-తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు**

పరకాల, ఆగస్టు 11, (ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ పథకంలో బ్యాంకు రుణం రద్దయిన ప్రతి రైతుకు తిరిగి రుణాలు ఇవ్వాలని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్‌రావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రుణాలు రద్దయిన రైతులకు బ్యాంకులు తిరిగి ఇవ్వకుండా అనేక నిబంధనలు పెట్టడం వల్ల రైతులు తిరిగి రునాలు పొందలేకపోతున్నారని అన్నారు. నోడ్యూపేరుతో కొన్ని రోజులు, ఈసీ పేరుతో మరల సొసైటీలు రైతులకు రుణాలు ఇవ్వకపోవడంతో రైతులు వ్యవసాయ అవసరాలకు నప్రైవేటు వడ్డీ వ్యాపారాలపై ఆధారపడుతున్నారని చెప్పారు. మొదటి రెండవ విడతల రుణమాఫీ జాబితాలో 30-40 శాతం రైతులు పేర్లు మిస్‌కావడంతో బ్యాంకులు, వ్యవసాయ అధికారులు చుట్టూ ప్రదిక్షణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకులో రుణం ఉన్న ప్రతి రైతు రుణమాఫీ చేయాలని అన్నారు. ప్రభుత్వం స్పందించి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీని ప్రతి రైతుకు అమలు చేయడంతో పాటు కొత్త రుణాలు అందించేలా కృషి చేయాలన్నారు. రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో పెద్ద గ్రామాలలోని జాతీయ బ్యాంకులు గ్రామీణ బ్యాంకులో, కోఆపరేటివ్ బ్యాంకులు ఐదు నుంచి పది గ్రామాల పరిధిలో పంట రునాలు ఇస్తున్నారన్నారు. గ్రామాలకు ఒక తేది నిర్ణయించి బ్యాంకు అధికారులకు వ్యవసాయ అధికారులతో సమన్వయం చేసి రెవిన్యూ అధికారుల సహకారం తీసుకొని రెండు వారాలలోపు రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో పంట రునాలు పునరుద్దరణ పూర్తి చేయవచ్చునని తెలిపారు.

## సింగరేణి మాజీ కార్మికులకు వెంటనే రివైజ్డ్ పెన్షన్ ఇవ్వాలి

**- మణుగూరు ఏరియా సీఐటీయూ బ్రాంచి కార్యదర్శి వి.వెంకటరత్నం**

మణుగూరు, (ప్రభాతవార్త, ఆగస్టు 11 :

సింగరేణి సంస్థలో పనిచేసిన మాజీ కార్మికులకు రివైజ్డ్ పెన్షన్‌ను వెంటనే ఇవ్వాలని మణుగూరు ఏరియా సీఐటీయూ బ్రాంచి కార్యదర్శి వి.వెంకటరత్నం అన్నారు. ఆయన ఆదివారం స్థానిక శ్రామికభవన్ సీఐటీయూ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మణుగూరు ఏరియాలో పదవీవిరమణ పొందిన కార్మికులకు 11వ వేతన సవరణ పెన్షన్‌ను ఇవ్వాలని అన్నారు. ఇప్పటివరకు రిటైర్డ్ కార్మికులు 10వ వేతన ఒప్పందం జీతం ప్రకారమే పెన్షన్‌ను తీసుకుంటున్నారని, వారికి 11వ వేతన ఒప్పందం ప్రకారం పెరిగిన జీతాలతో లెక్కకట్టి పెన్షన్‌ను రివైజ్‌చేసి ఇవ్వాలని కోరారు. టీవీఎంవీ ప్రసాద్, లక్ష్మణరావు, రామ్మూర్తి, ఈశ్వరరావు, విల్సన్‌రాజు, ప్రభాకర్‌రావు, భిక్షపతి, రాజ్‌కుమార్, బుచ్చిరెడ్డి, శ్రీకాంత్, కల్లోజుల శ్రీను, సుమన్ పాల్గొన్నారు.

# బొజ్జ తారకం 8వ వర్ధంతి మహాసభను జయప్రదం చేయండి

*నర్సంపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త*



సెప్టెంబర్ 16 నుండి 30వ తేది వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ప్రజా హక్కుల ఉద్యమకారుడు హైకోర్టు సీనియర్ న్యాయవాది అమరుడైన బొజ్జతారకం 8వ వర్ధంతి మహాసభను జయప్రదం చేయాలని ఆర్‌పిఐ(బి) రాష్ట్ర అద్యక్షుడు జన్ను సాంబయ్య, ప్రధాన కార్యదర్శి అంకేశ్వరపు రమేష్‌లు పిలుపునిచ్చారు. ఆదివారం నర్సంపేట ఆచార్య డిగ్రీ కళాశాలలో అందుకు సంబందించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఉమ్మడి జల్లా ప్రధాన కార్యదర్శి గునిగంటి రమేషన,జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల రవి, జిల్లా కార్యదర్శి తారల, శంకర్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. షాహిదాబేగం, గుగులోతు సోనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సుదర్శన నారహింహ యాగము

*నర్సంపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త*



స్థానిక భూనీలా సమేత వెంకటేశ్వరస్వామి దేవస్థానము నర్సంపేట శ్రావనమాస ఉత్సవాల్లో భాగంగా ఉదయం 10గంటల స్వాతి నక్షత్ర ప్రయుక్త సుదర్శన నరసింహ యాగము కన్నుల పండుగగా మహా వైభవోపేతముగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎర్ర జగన్మోహన్‌రెడ్డి, కమిటీ సభ్యులు వేంశెట్టి శ్రీనివాస్, దుబ్బా రమేష్, సుధాకర్, భక్తులు, శ్రీవైష్ణవ మహిళ ఐక్యవేదిక వరంగల్ బృందం వారిచే విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం నరసింహ యాగంలో పాల్గొన్నారు.

# శ్రావణ మాన శ్రీవైష్ణవి మహిళామనుల తాంబూల ఉత్సవాలు

*నర్సంపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త*



ఆదివారం స్థానిక భూనీల సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రావణమాసోత్సవాలలో భాగంగా శ్రీవైష్ణవ మహిళా విభాగం వరంగల్ శాఖ మహిళలు తొలుత సుదర్శన యాగంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చక స్వామి శ్రీవిద్య, రామానుజాచార్య వేడుకలను వచ్చిన మహిళలకు పసుపు, కుంకుమ, వాయినం, తాంబూలాలు 35మంది మహిళా వైష్ణవులకు ఒకరినొకరు సౌభాగ్యము కోసమై పూజదికాలు నుదుటి కుంకుమ బొట్టు పెట్టుకొని ఆనందోత్సవాలతో చేసుకున్నారు.

# భక్తి శ్రద్దలతో పోచమ్మ బోనాల వేడుకలు

*చెన్నారావుపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త*



మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఆదివారం భక్తి శ్రద్దలతో పోచమ్మ బోనాల వేడుకలు జరిగాయి. శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని గ్రామంలో ఇంటింటా బోనాలు సందడి నెలకొంది. మహిళలు బోనాలతో సమీపంలోని పోచమ్మ ఆలయాల వద్దకు తరలివెళ్లారు. డప్పుల చప్పులు నృత్యాలతో గుడి దగ్గరికి వెళ్లి బోనాలు సమర్పించారు. పాడి పంటలు పిల్లా పాపలతో చల్లగా ఉండాలని పోచమ్మ తల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లో సైతం పోచమ్మ తల్లి బోనాల వేడుకలు ఘనంగా జరిగాయి.

# మృతుడి కుటుంబానికి పెద్ది పరామర్శ

*నల్లబెల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త*



మండలంలోని రుద్రగూడెం బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు అబ్బు జైపాల్‌రెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపిపి డా.బానోతు సారంగపాణిలు ప్రార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీ, మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగచారి, క్లస్టర్ ఇంచార్జి మామిల్లా మోహన్‌రెడ్డితోపాటు పార్టీ నాయకులు, నూటెంకి సూరయ్య, మాజీ సర్పంచ్ మల్లాది సాంబరెడ్డి, ఊరటి అమరేందర్, ఘొటిరెడ్డి రాజిరెడ్డి, రామచంద్రారెడ్డి, వినోద్, వినయ్, సదానందం, మహేష్‌రెడ్డి తోట మొగిళి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న సొసైటిలో విచారణ

*నల్లబెల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త*



గత కొంత కాలంగా నల్లబెల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జరిగిన అవక తవకలపై బాధిత రైతుల ఫిర్యాదు మేరకు ఉన్నతా ధికారుల ఆదేశానుసారం కార్యాలయంలో విచారణ చేపట్టినట్లు నర్సంపేట గ్రామీణ సిఐ రాజగోపాల్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఆదివారం సహకార సంఘం కార్యాలయంలో విచారణ చేపట్టడంతో పాటు రికార్డులను పరిశీలించి రైతులకు సంబందించిన సమస్యలను అడిగి తెలుసుకున్నట్లు గ్రామీణ సిఐ పేర్కొన్నారు. విచారణలో జరిగిన పరిణామాలను సంబంధిత ఉన్నతాధికారులకు, పోలీస్ ఉన్నతాధికారులకు తెలియపరుస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ విచారణ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ ప్రశాంత్‌బాబు, ఖానాపురం ఎస్ఐ సిహెచ్ రఘుపతి, దుగ్గొండి ఎస్ఐ ఎస్.వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# అనారోగ్య బాదితులకు పరామర్శ

*చెన్నారావుపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త*



జ్వరంతో బాధపడుతున్న ఇద్దరు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీ మండల నాయకులు ఆదివారం పరామర్శిం చారు. మండలంలోని బోడ మాణిక్యంతండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు భూక్య మోహన్‌నాయక్, నర్సునాయక్, వీరు ఇద్దరు డెంగీ జ్వరంతో బాదపడుతూ ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, వీరిని పరామర్శించారు. వీరి ఆరోగ్య పరిస్థితిని అడిగి మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్‌ని కోరారు. వీరిన పరామర్శించిన వారిలో మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్, యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, 16చింతలగ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బానోతు రమేష్‌నాయక్, బాలు నాయక్, బాషాబోయిన రమేష్, దస్రునాయక్, సంతోష్ పాల్గొన్నారు.

# దండోరా అమరవీరుల త్యాగం వృదా కానివ్వం

## -ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు జన్ను రవి మాదిగ

*చెన్నారావుపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త*

మాదిగ అమరవీరుల త్యాగం వృదా కానివ్వమని ఎమ్మార్పిఎస్ ఉద్యమ వరంగల్ జిల్లా నాయకులు మండలంలోని పాతముగ్ధుంపురం గ్రామానికి చెందిన జన్ను రవి మాదిగ అన్నారు. ఆగస్టు 9న డిల్లీలో అంబేద్కర్ ఆడిటోరియంలో నిర్వహించిన మాదిగ అమరవీరుల కృతజ్ఞత సభకు హాజరై మాట్లాడుతూ ఏ,బి,సి,డి వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు మాదిగ అమరవీరులకు అంకితం అని గుర్తు చేస్తూ మాదిగ అమరవీరులకు కృతజ్ఞతలు తెలిపారు. 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటల ఫలితమే నేడు సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై మాదిగలు ఆనందం వ్యక్తం చేయడం హర్షనీయమన్నారు. వర్గీకరణకు సహకరించిన వివిధ రాజకీయ పార్టీ కేంద్ర రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మార్పిఎస్ నర్సంపేట డివిజన్ నాయకులు ఆకులపల్లి ఉప్పయ్య, ప్రేమ్‌కుమార్, సాగర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

# కబడ్డీ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం

*దుగ్గొండి, ఆగస్టు 11, ప్రభాతవార్త*



మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన రాంరెడ్డి రాంరెడ్డి వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఐన సందర్భంగా గిర్నిబావిలో ఆదివారం దుగ్గొండి ప్రైవేటు పీఈటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సన్మానం చేశారు. కాగా వెంకటాపురం గ్రామానికి చెందిన కక్కెర్ల మల్లికార్జున్, సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారన్నారు. ఈ సందర్భంగా జిల్లా కబడ్డీ అధ్యక్షుడు రాంరెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత కబడ్డీ క్రీడాకారులకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందిస్తామన్నారు. కబడ్డీ క్రీడాకారుల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతామన్నారు. జిల్లా కారుల నైపుణ్యం పెంపొందించే విధంగా అహర్నిషలు కృషి చేయాలన్నారు. కబడ్జీ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నా ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాఖాన్‌ను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పుప్పాల ఎల్లయ్య, యాదగిరి కుమారస్వామి, నర్సింహారెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, సమ్మాలు, జనార్దన్‌రెడ్డి, వీరారెడ్డి, వెంకటేశ్వర్లు, రాజయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు ఇటుకాల దేవేందర్, కార్తిక్, వినోద్, రాజేందర్, పవన్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం అక్రమంగా రవాణా చేస్తే చర్యలు

*దుగ్గొండి, ఆగస్టు 11, ప్రభాతవార్త*



రేషన్ బియ్యం అక్రమంగా రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని నాచినపల్లి గ్రామంలో ఆదివారం దుగ్గొండి పోలీసులు సమాచారం ఇచ్చిన మేరకు లక్క నరేష్ ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని నాచినపల్లి నుండి పది క్వింటాళ్ల బియ్యాన్ని టాటా ఏసీలో తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారన్నారు. పది క్వింటాళ్ల బియ్యం విలువ 30 వేలు ఉంటుందన్నారు. వెంటనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారన్నారు. కాగా మండలంలోని మహ్మదాపురం గ్రామంలో కమ్మపల్లి గ్రామానికి చెందిన అల్లె మహేందర్ ప్రభుత్వ రేషన్ బియ్యం మహ్మదాపురం గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరిగి నాలుగు క్వింటాళ్ల బియ్యాన్ని కొనుగోలు చేసి అక్రమంగా తరలిస్తున్న క్రమంలో పట్టుకున్నారన్నారు. దాని విలువ రూపాయలు 12వేలు ఉంటుందన్నారు. కేసు నమోదు చేసి సివిల్ సప్లయ్ అధికారులకు అప్పగించారన్నారు. పోలీసులు రాజశేఖర్, రవి తదితరులు ఉన్నారు.

# రుణమాఫీపై రైతులు ఆందోళనకు గురికావద్దు

*నల్లబెల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త*

రుణమాఫీలో జరిగిన తప్పులను సరిచేసుందకు ప్రభుత్వం నెల రోజుల గడువు ఇచ్చింది, రైతులు ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని నల్లబెల్లి పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 35 ఏళ్లకు సంబంధించిన పంట రుణాల మంజూరికి సంబందించిన రికార్డులు కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని, అభ్యంతరాలు ఉన్న రైతులు వచ్చి పరిశీలించుకోవచ్చని తెలిపారు. పంట రుణాల మాఫీ కోసం ఆధార్ కార్డులు, ఆన్‌లైన్ చేసే క్రమంలో జరిగిన పొరపాట్లను సిబ్బంది సరి చేస్తున్నారని తెలిపారు. కొందరు వ్యక్తులు, రైతులకు తప్పుడు సమాచారాన్ని చేరవేస్తూ గత పది రోజులుగా అధికారులను ఇబ్బందికి గురి చేస్తున్నారని ఆరోపించారు. రైతులు తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దన్నారు. అక్రమంగా సిబ్బందితో పాటు తనపై పోలీసులు పెట్టిన కేసును ఎదుర్కొంటున్నారు. సహకార సంఘంలో ఎలాంటి అవినీతి అక్రమాలు జరగలేదని తెలిపారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు ముత్యాల సాంబయ్య, భూక్య దేవ్‌సింగ్, ఉప్పుల రవి, శ్రీపతి, కొంరయ్య తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ సేన మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా ధరావత్ శారద నాయక్


*భూపాలపల్లి రూరల్, ఆగస్టు 11, ప్రభాతవార్త*



సేవాలల్ సేనా మహిళా విభాగం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలిగా దరావత్ శారద భాయిని ఈ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు నాయక్ నియమించారు. శారతభాయి జిల్లాలోని మహిళా లంబాడీల హక్కుల సాధనకు చేసిన పోరాటం ఫలితంగా ఈనెల 9వ తేదిన హైదరాబాద్‌లోని జగ్జీవన్ రావు భవనంలో జరిగిన గిరిజన మహాసభలో జిల్లాలోని మహిళా లంబాడి కులస్తుల కోరిక మేరకు నియమించి, నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శారదబాయి మాట్లాడుతూ జిల్లాలో మహిళా లంబాడి కులస్తులకు తాను చేసిన సేవలు గుర్తించి తనను సేవాలాల్ సేన మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలుగా నియమించినందుకు రాష్ట్ర కమిటీ అధ్యక్షులు రాంబాబు నాయక్‌తో పాటు రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా అధ్యక్షుడు సురేష్ నాయక్, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గూగులోత్ సంతోష్ నాయక్‌కు సేవాలాల్ సేన అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# చిన్నారి మనస్వి రెడ్డిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే గండ్ర

*గణపురం, ఆగస్టు 11, ప్రభాతవార్త*



గణపురం మండల కేంద్రానికి చెందిన పింగళి సాధన రెడ్డి దీప్తి కుమార్తె మనస్వి రెడ్డి నూతన వస్త్ర ఫల పుష్పలంకరణ కార్యక్రమానికి భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై చిన్నారి మనస్విరెడ్డిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పింగళి రమేష్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రేపాక రాజేందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దూడపాక శంకర్, వైస్ ఎంపీపీ విడుదని అశోక్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటేమియా, నారగాని దేవేందర్ గౌడ్, మోటపోతుల శివశంకర్ గౌడ్, పోతర్ల అశోక్, బోనాల రాజమౌళి, గుర్రం తిరుపతి, ఓరుగంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15న ప్రతి పోలింగ్‌బూత్‌లో జాతీయజెండాను ఎగురవేయాలి

*అశ్వాపురం,ఆగస్టు10,ప్రభాతవార్త.*

ఆగస్టు 15న మండలంలోని ప్రతి పోలింగ్‌బూత్‌లో జాతీయజెండాను ఎగురవేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్రనాయకులు ముస్కు శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం మొండికుంటలో పార్టీ మండల అధ్యక్షుడు కల్లూరి రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ జాతీయ కమిటి పిలుపుమేరకు 15న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి బూత్‌లో జాతీయ జెండాను ఎగురవేయాలని అన్నారు. సీతారామప్రాజెక్టు ద్వారా తుమ్మలచెరువుకు నీరు అందించాలని,మండలంలోని 24గ్రామ పంచాయతీలలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా వైద్యశిబిరాలు నిర్వహించాలని తీర్మానం చేశారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపాములు ఐలయ్య సున్నం సారయ్య కోలా భాస్కర్ కొల్లు లింగారెడ్డి గోసుల రాములు సోమా కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టు యోగిరెడ్డి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

**-ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున**

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



ఆగస్టు 9వ తేదిన ఆత్మహత్య చేసుకున్న జర్నలిస్ట్ యోగి కుటుంబాన్ని ఆదుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఏఐఎఫ్‌డిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఓంకార్ భవన్ వరంగల్ నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈ సందర్భంగా గడ్డం నాగార్జున మాట్లాడుతూ జర్నలిస్ట్ యోగి రెడ్డి నికచ్చితమైన నిజాయితీగల వ్యక్తి యోగి, అందరిలో కలిసి మెలిసి అందరితో మంచిగా ఉండేవాడు. తన సొంతంగా రీల్స్ చేస్తూ మరొక ఛానల్‌లో పనిచేస్తున్నాడు. ఆయన ఆర్థిక పరిస్థితులు తాళలేక కూతురితో సహా తన సొంత ఆఫీసులో ఆత్మహత్యచేసుకున్నాడు. ఈ ఘటన చాలా బాధాకరం సమాజంలో జరిగే ప్రతి కార్యక్రమాన్ని ప్రపంచానికి చూపించే జర్నలిస్టుకే ఈ విధంగా ఇబ్బందులు అయితే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటన్నారు. జర్నలిస్టులు మనోధైర్యాన్ని కోల్పోకుండా ధైర్యంగా ముందుకు సాగాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నామన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి 50లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి డబుల్‌బెడ్‌రూమ్ ఇవ్వాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ప్రజలలో ఐక్యత, సమగ్రతను పెంపొందించుటకే తిరంగా కార్యక్రమం

**- బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ**

*ప్రభాతవార్త- సుబేదారి:*



దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వారిని స్మరించుకునేందుకు భారతదేశ 75వ స్వాతంత్ర్య వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజలలో దేశభక్తిని పెంపొందించడానికి కాంగ్రెస్ తప్పులను బహిర్గతం చేస్తూ బిజెపి హర్-ఘర్ తిరంగ ప్రచారాన్ని ప్రారంభించిందని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు. హర్‌ఘర్ తిరంగ కార్యక్రమం పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ బిజెపి యువ మోర్చ ఆధ్వర్యంలో ఈ రోజు హనుమకొండ భీమారం నుండి కాకతీయ యూనివర్సిటీ జంక్షన్ వరకు తిరంగా ర్యాలీ చేపట్టారు. ఈ యొక్క కార్యక్రమానికి బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మరెడ్డి, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలందరు వారి వారి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయ్యాలని, వ్యక్తిగత అభిప్రాయాలు, కుల, మత అభిప్రాయ బేదాలకన్నా జాతీయ భావనే అత్యుత్తమమన్నారు. ప్రతి ఒక్కరు నా దేశం అని భావించినప్పుడే దేశం ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బిజెపి జిల్లా యువ మోర్చా అద్యక్షులు తీగల భరత్‌గౌడ్, యువ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు తరుణ్‌రెడ్డి, దయాకర్, బిజెపి మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు రత్నా లక్ష్మి, జిల్లా నాయకులు గొర్రె ఓంప్రకాష్, మహేందర్‌పటేల్, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎరుకల దివాకర్, నిఖిల్‌చోప్రా, యువ మోర్చ నాయకులు హరీష్, మూల రాము, మురళీ, వెంకట్రామణ, రాజు, శివ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలతోనే మమేకమైనప్పుడే అధికారులకు గుర్తింపు

*శాయంపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త*

ప్రజలతో మమేకమై పనిచేసినప్పుడే అధికారులకు తగిన గుర్తింపు లభిస్తుందని పరకాల ఏసీపీ కిషోర్‌కుమార్ అన్నారు. శాయంపేట పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వర్తించిన గొట్టిముక్కల రమేష్ ఉద్యోగ విరమణ సన్మాన సభ ఆదివారం ఎస్ఐ సిహెచ్ ప్రమోద్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎసిపి కిషోర్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఉద్యోగ విరమణ తప్పదని అన్నారు. ప్రజలతో కలిసి మెలిసి పని చేసినప్పుడే ఉద్యోగులను ప్రజలు చిరస్థాయిలో గుర్తుంచుకుంటారని అన్నారు. హోంగార్డుగా రమేష్ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం రమేష్ దంపతులను పూలమాలలు, శాలువ, మెమొంటోలతో సత్కరించారు. శాయంపేట పోలీస్ స్టేషన్ నుండి ఇటీవల బదిలీపై వెళ్లిన ఏఎస్ఐ శైలజ, హెడ్ కానిస్టేబుల్ స్వామి నాయక్‌లకు కూడా సత్కరించారు. శాయంపేట పరకాల సిఐలు పి.రంజిత్‌రావు, క్రాంతికుమార్, శాయంపేట దామెర ఎస్ఐలు ప్రమోద్‌కుమార్, అశోక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**జయశంకర్ వార్త**

**జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ**

# వాయనాడు బాధితుల కోసం సీపీఐ విరాళాల సేకరణ

*భూపాలపల్లి, ఆగస్టు11, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి పట్టణంలో సీపీఐ ఆద్వర్యంలో వాయనాడ్ బాధితుల కోసం విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ వాయనాడు జాతీయ విపత్తుగా ప్రకటించాలని, బాధిత కుటుంబాలకు ప్రతి ఒక్కరు అండగా నిలబడాలని కోరారు. పట్టణంలో సేకరించిన నిధులను కేరళ ప్రభుత్వానికి అందజేయటం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నేరేళ్ల జోసఫ్, వేముల శ్రీకాంత్, యాకూబ్ పాష, పీక రవి, గోనెల తిరుపతి, ఏకు రాములు, గోలి లావణ్య, వనిత, స్వరూప, రజిత, శ్రీలత, చందన తదితరులు పాల్గొన్నారు.

# వివాదంలో చిక్కుకున్న పోచమ్మ గుడి

*భూపాలపల్లి, ఆగస్టు11, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలోని మొయిన్ రోడ్డులో గల పోచమ్మ గుడి ఆలయం విషయంలో దాదాపు ఆరు మాసాల నుండి వివాదం నెలకొంది. గత 15 సంవత్సరాలుగా గుడి వద్ద సేవలను అందిస్తున్న సాంబలక్ష్మి తన జీవనం సాగిస్తున్నది. గత ఆరు మాసాలుగా కొంత మంది కుట్ర పూరితంగా సేవలకు ఇబ్బందులకు గురిచేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపిస్తూ ఆదివారం పోచమ్మ గుడి వద్ద నిరసన వ్యక్తం చేశారు. గత కొన్నేళ్లుగా సేవలను అందిస్తున్న నాకు న్యాయం చేయాలని సాంబలక్ష్మి కోరుతున్నారు.

# బీజేపీ ఆద్వర్యంలో బైక్ ర్యాలీ

*భూపాలపల్లి, ఆగస్టు11, ప్రభాతవార్త*

బీజేపీ జాతీయ పార్టీ పిలుపు మేరకు బీజేపీ, బీజేవైఎం, వివిధ మోర్చాల ఆద్వర్యంలో ఆదివారం భూపాలపల్లి పట్టణంలో హర్‌ఘర్ తిరంగ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంకు జిల్లా అద్యక్షులు ఏడునూతుల నిషిధర్‌రెడ్డి హాజరు కాగా కార్యకర్తలు పట్టణంలో బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు బట్టు రవి, సామల మదుసూదన్‌రెడ్డి, దొంగల రాజేందర్, రఘునాథ్‌రెడ్డి, కోరే సుధాకర్, మనోహర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, లింగారెడ్డి, గాలిఫ్ రాజు, మునిందర్, రాకేష్‌రెడ్డి, శంకర్, కుమార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# పనిచేసే వారికే పట్టం కట్టండి

## -టిఆర్ పిఎస్ అధ్యక్ష అభ్యర్థి

## వల్లకాటి రాజ్‌కుమార్

మహబూబాబాద్,ఆగస్టు11,(ప్రభాతవార్త

పద్మశాలి సంఘం అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడే వ్యక్తినే అధ్యక్షునిగా గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఎన్నికల అభ్యర్థి వల్లకాటి రాజ్‌కుమార్ కోరారు. ఆదివారం స్థానిక ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పద్మశాలిల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషిచేస్తానన్నారు. 50ఏళ్లు దాటిన చేనేత కార్మికులకు పెన్షన్ అందేవిధంగా కృషిచేస్తానన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరువడం ద్వారా నాయకులకు తగిన గుర్తింపు లభిస్తుందన్నారు.



ఈ నెల 18న జరిగే ఎన్నికల్లో మగ్గం గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల వెంకన్న, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, కోశాధికారి రమేష్, చందా మల్లయ్య, బాలరాజు, సుధాకర్, హరి, సమ్మయ్య, కిషోర్, శ్రీనివాస్, జగదీశ్వర్, రవి, చిదిరాల ఉషారాణి, రాజేశ్వరి, ఆయా మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## ఘనంగా తీజ్ పండుగ వేడుకలు

మహబూబాబాద్,ఆగస్టు11,(ప్రభాతవార్త



బంజార సాంప్రదాయ పండుగ తీజ్‌ను ఆదివారం శనిగపురం శివారు గుండ్లబోడు తండాలో సేవాలాల్‌సేన ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ సేన రాష్ట్ర కోకన్వీనర్ వెంకన్ననాయక్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా తీజ్ వేడుకన గత పది సంవత్సరాలుగా ఒకేరోజు నిర్వహిస్తున్నామని ప్రభుత్వం గుర్తించి సెలవుదినంగా ప్రకటించాలన్నారు. అన్ని మతాల పండుగలకు నిదులు కేటాయించినట్లు తీజ్ పండుగకు కూడా నిధులు కేటాయించాలన్నారు. ఈ వేడుకల్లో జాతీయ నాయకులు దారావత్ మోతీలాల్‌నాయక్, జిల్లా నాయకులు వినోద్, బాబురావునాయక్, బన్సిలాల్, రవి, శంకర్, లింగన్న, రమేష్, శ్రీను, సంజీవ్, వంశి, మంగిలాల్, చంద్రు, లాలు, భద్రు, వర్ష, ప్రియాంక, జాబిలి, నందిని, లక్ష్మి, ప్రసన్న, చిట్టి, జాను పాల్గొన్నారు.

## మరిపెడ సిఐగా రాజ్‌కుమార్‌గౌడ్

మరిపెడ,ఆగస్టు11,(ప్రభాతవార్త



మరిపెడ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఎస్. రాజ్‌కుమార్‌గౌడ్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఇక్కడ విదులు నిర్వహించిన హతిరాం మల్టీజోన్-1కు బదిలీపై వెళ్లారు. అక్కడ విదులు నిర్వహించిన రాజ్‌కుమార్‌గౌడ్ ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా పోలీస్‌సిబ్బంది బొకేలు, శాలువాలతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలన్నారు. ప్రజలతో ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహించాలన్నారు. చట్టానికి లోబడి ప్రజలు తమ జీవితాలను సుఖసంతోషాలతో గడుపుకోవాలని, ఎవరైనా చట్టవ్యతిరేక పనులు నిర్వహిస్తే సహించేది లేదన్నారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ బోనాల పండుగ

## -కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నూకల

## నరేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రసాద వితరణ

మరిపెడ,ఆగస్టు11,(ప్రభాతవార్త



మున్సి పాలిటి పరిధిలోని ఆర్ సురేందర్‌రెడ్డి రియల్ ఎస్టేట్ వెంచర్‌లోని ముత్యాలమ్మ గుడికి వేలాదిగా తరలివచ్చిన భక్తులకు కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేష్‌రెడ్డి ఆధ్వర్యంలో చక్కెర పొంగలి, పులిహోర వితరణ చేయడం జరిగింది. పచ్చని ప్రకృతి ఒడిలో పట్టువస్త్రాలు ధరించిన మహిళలు బోనమెత్తుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించారు. పురుషులు కోడిపుంజులు, యాటపోతులను అమ్మవారికి బలిచ్చారు. చిన్నలు పెద్దలు కలగలిసి జరుపుకున్న ఈ వేడుక ఆద్యాంతం గ్రామ ప్రజల ఐక్యతను చాటింది.

## బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడి అమానుషం

మహబూబాబాద్ రూరల్,ఆగస్టు11,(ప్రభాతవార్త

బంగ్లాదేశ్‌లో మైనార్టీలైన హిందువులపై జరుగుతున్న దాడులు అమానుషం అని దీన్ని టిపిటిఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మంచ శ్రీశైలం అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో నియంతను గద్దెదించేందుకు, ప్రభుత్వ మార్పు కోసం విద్యార్థులు చేపట్టిన నిరసనలను ప్రజాస్వామిక హక్కుగా భావిస్తున్నామని కాని క్రమంగా ఆ ఉద్యమం సాంఘిక శక్తుల చేతుల్లోకి వెళ్లి దాడులు, హింస, మారణకాండ, లూటీలకు దారితీసిందన్నారు. ఈ దాడులపై నూతనంగా ఏర్పడ్డ ఆ దేశ ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి ప్రజలందరికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఇదే సమయంలో హిందువులకు, వారి దేవాలయాలకు రక్షణగా ముస్లిం సోదరులు నిలుస్తున్నారన్న వార్తలను స్వాగతిస్తున్నామన్నారు. మత తత్వం కంటే మానవత్వమే గొప్పదన్న సత్యాన్ని ఈ సంఘటనలు రుజువుచేస్తున్నాయన్నారు. ప్రపంచ దేశాలు, ప్రజలు మతాన్ని వ్యక్తిగత విశ్వాసంగా పాటిస్తూ పరమత సహనాన్ని కలిగి ఉండాలని ప్రభుత్వాలు ఆ దిశగా కృషిచేయాలని టిపిటిఎఫ్ తరుపున కోరుతున్నామన్నారు. ఆయన వెంట సంఘం ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## గృహాల మధ్య మురుగు గుంతను వెంటనే పూడ్చాలి

## -పూసలతండా గిరిజనుల ఆందోళన

మరిపెడ,ఆగస్టు11,(ప్రభాతవార్త



మండలంలోని ఎడ్జెర్ల గ్రామపంచాయతీ పరిధిలోని పూసల తండాలో గృహాల మధ్య త్రవ్విన మురుగు గుంతను తక్షణమే పూడ్చాలని తండాకు చెందిన గిరిజనులు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక గుంత వద్ద ఆందోళన చెపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూసలతండాలో మరుగుదొడ్ల నుండి వెలువడిన మురుగునీరు సైడ్ డ్రైనేజ్ లేకపోవడంతో రోడ్డుపై ప్రవహిస్తుందన్నారు. ఈ నెల 5న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా తండాకు అధనపు కలెక్టర్ డేవిడ్ రావడంతో అప్పటికప్పుడు గుంతను త్రవ్వారన్నారు. దీంతో నిల్వ ఉన్న మురుగునీరు దుర్వాసన వెదజల్లడంతో పాటు దోమలు విపరీతంగా వ్యాపిస్తున్నాయని తండావాసులు వాపోయారు. దోమల కారణంగా తండాలో చాలామందికి జ్వరాలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా తండాలో ఉన్న చేతిపంపు చుట్టూ మురుగు నీరు నిల్వ ఉంటుందని ఇదే చేతిపంపు నీరు తాము త్రాగుతున్నామన్నారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి గృహాల మధ్య ఉన్న మురుగు గుంతను పూడ్చడంతో పాటు చేతిపంపు వద్ద ఉన్న మురుగునీటిని తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో బాదావత్ నారాయణ, బానోత్ శ్రీను, వీరన్న, వెంకన్న, నెహ్రు తదితరులు పాల్గొన్నారు.

## బంచరాయితండాలో అంబరాన్నంటిన తీజ్ సంబరాలు

కురవి,ఆగస్టు11,(ప్రభాతవార్త



బంజారాల సాంప్రదాయక ప్రతీకైన తీజ్ పండుగను ఆదివారం మండలంలోని బంచరాయి తండాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన బానోత్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ పండగ తొమ్మిదిరోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయని పెళ్లికాని యువతులు ఈ వేడుకను ఘనంగా నిర్వహించుకుంటారన్నారు. ఈ పండుగలో బోరడి ఘుప్కెరో కార్యక్రమం ఒక ప్రత్యేక ఘట్టం. బోరడి అంటే రేగు ముళ్లని, ఘుప్కెరో అంటే గుచ్చడం అని అర్థం. బుట్టల్లో గోదుమలు చల్లి రోజు సాయంత్రం బోరడి ఘుప్కెరో కార్యక్రమం నిర్వహిస్తారు. ఢమోళి చుర్మో కార్యక్రమంలో భాగంగా బియ్యం పిండితో రొట్టెలు చేసి బెల్లంను కలిపి ముద్దను చేసి మేరమా భవాని అమ్మవారికి సమర్పిస్తారు. గోస్ గోర్ పూజాలో భాగంగా తొమ్మిదవ రోజు బంజారా ఆరాధ్య దేవతల ప్రతిరూపాలను మట్టితో చేసి పూజించి వారికి పెళ్లి చేస్తారు. అబ్బాయి, అమ్మాయి ప్రతిరూపాలను మట్టితో చేసి ఆరాదిస్తారు. పెళ్లి అయితే ఇంటిని వదిలి వెళ్లాల్సి వస్తుందని దుఃఖంతో ఎడుస్తుండగా సోదారులు ఓదార్చుతారు. బావ వరుస అయిన వారు ఆట పట్టిస్తూ ఈ కార్యక్రమం కొనసాగుతందన్నారు. తీజ్ నిమజ్జనానికి బంధు మిత్రులను ఆహ్వానించి అత్యంత పవిత్రంగా మేరమా భవాని సేవాబాయ/సేవాలాల్‌కు పూజలు నిర్వహించి నిమజ్జనం చేయడంతో వేడుక ముగుస్తుందన్నారు. సాదు, సీతారాం, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## ఏపీ సిఎం చంద్రబాబును కలసిన కొండపల్లి

మహబూబాబాద్,ఆగస్టు11,(ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని హైద్రాబాద్‌లోని ఎన్‌టిఆర్ ట్రస్ట్ భవన్‌లో ఆదివారం జరిగిన సమావేశంలో మహబూబాబాద్ టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు కొండపల్లి రామచందర్‌రావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సభ్యత్వ నమోదు, కిందిస్థాయి నుండి నాయకత్వాన్ని తయారుచేయడం, తెలంగాణలో పార్టీ బలోపేతంపై నాయకుల నుండి సిఎం చంద్రబాబు సూచనలు, అభిప్రాయాలు తీసుకున్నట్లు తెలిపారు.

## దళితుల సమైక్యతతోనే రిజర్వేషన్లు సాధ్యం

మహబూబాబాద్ నెహ్రుసెంటర్,ఆగస్టు11,(ప్రభాతవార్త

దళితులు సమైక్యంగా ఉండి ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు సాధించుకోవడం ద్వారానే సామాజిక న్యాయానికి పరిపుష్టత వస్తుందని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి అన్నారు. ఆదివారం స్థానిక గుండ్లకుంటకాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 77ఏండ్ల స్వాతంత్ర్యాన్ని పురస్కరించుకొని రాజ్యాంగం ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై ఈ నెల 12న స్థానిక పెరుమాండ్ల జగన్నాధం భవన్‌లో జిల్లాస్థాయి సెమినార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సెమినార్‌లో కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్‌బాబు, జిల్లా ఉపాధ్యక్షుడు సాదుల శ్రీనివాస్‌లు ప్రధాన వక్తలుగా ప్రసంగిస్తారన్నారు. విద్యావంతులు, యువకులు, మహిళలు, మేధావులు, సామాజిక సంఘాల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సెమినార్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండుల మహేందర్, వెంకన్న, ముత్తయ్య, నాగార్జున, సతీష్, ఉపేందర్, సురేష్, శేఖర్, వెంకన్న, రవి, రాంబాబు, అంబరీష తదితరులు పాల్గొన్నారు.



## యోగిరెడ్డి,కూతురు అద్యకు ఘన నివాళ్ళు

నెల్లికుదురు,ఆగష్టు 11, (ప్రభాతవార్త



తొలివెలుగు జర్నలిస్టు వరంగల్ కరస్పాన్డెంట్ యోగిరెడ్డి,కూతురు అద్యకు ఆకాల మృతిపట్ల మండల జర్నలిస్టులతో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఆదివారం ఘన నివాళ్ళర్పించి,వారి ఆత్మకు శాంతి కలుగాని ఒక్క నిమిషం పాటు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ఘన నివాళ్ళర్పించారు.ఈ సందర్భంగా వారు పలువురు జర్నలిస్టులు,నాయకులు మాట్లాడుతూ....నీతి నిమబద్ధతతో ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం ప్రజల మద్యల్లో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం తొలివెలుగు కరస్పాన్డెంట్గా విదులు నిర్వహించి,తిరిగిరాని,కానరాని అనంత లోకాలకు వెళ్ళిన ఆయన ఆకాల మృతి యావత్తు జర్నలిజం రంగానికి తీరని లోటన్నారు.ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయడం లేదన్నారు.ఇటీవల అధికారంలోకి వచ్చిన ప్రజాప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వమైన జర్నలిస్టుల సంక్షేమాన్ని పరిగణలోకి తీసుకుని యోగిరెడ్డి కుటుంబాన్ని అన్ని విదాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో నెల్లికుదురు జర్నలిస్టులు బొద్దు అశోక్,మద్ది వెంకటేశ్వర్లు,మస్కపురి కుమారస్వామి, మస్కపురి సుధాకర్,సిరబోయిన జగన్ యాదవ్,జిలుకర శ్రీధర్, గుగులోతు నగేష్,రాజకీయ నాయకులు ఎచ్ వెంకటేశ్వర్లు,పెరుమాండ్ల గుట్టయ్య,వెన్నాకుల శ్రీనివాస్,కుమ్మరికుంట్ల మౌనేందర్,వెన్నం క్రాంతి కుమార్,గొట్టిముక్కుల వీరారెడ్డి,చదల ఏలియా,నారబోయిన మల్లయ్య,గడ్డమీది వేణు,పయ్యావులు భిక్షం,గుగులోతు రాజుతోపాటు పలువురు పాల్గొన్నారు.

## నల్లబెల్లం,పటిక పట్టివేత : ఎస్సై రమేష్‌బాబు

నెల్లికుదురు, ఆగష్టు 11, (ప్రభాతవార్త



మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న రామకృష్ణ క్రాస్‌రోడ్డు వద్ద పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న క్రమంలో పటికతోపాటు నల్లబెల్లంను పట్టుకున్నట్లు స్థానిక ఎస్సై రమేష్‌బాబు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ... నెల్లికుదురు,ఇనుగుర్తి, కేసముద్రం,తొర్రూరు మూడురోడ్ల కూడలి రామకృష్ణ క్రాస్‌రోడ్డు వద్ద పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న క్రమంలో అనుమనంగా ఉన్న కారును పరిశీలించగా అందులో 10కింటాళ్ళ పటికతోపాటు 02కింటాళ్ళ నల్లబెల్లంను పట్టుకుని స్వాదీనం చేసుకోవడంతోపాటు తరలిస్తున్న గుగులోతు రమేష్,వాంకుడోత్ సుమన్‌లు కల్వల తండా శివారు ముత్యా లమ్మ తండాకు చెందిన వారితోపాటు కల్వల తండా కేసముద్రంనకు చెందిన భూక్య రాంచంద్రులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

చిన్నగూడూరు,ఆగస్టు11,(ప్రభాతవార్త



కల్లుగీత కార్మికులు సమస్యలను పరిష్కరించాలని సంఘం రాష్ట్రనాయకులు గునిగంటి మోహన్ కోరారు. ఆదివారం సంఘం మండల అధ్యక్షుడు గంధసిరి వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 18న సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకొని జైత్రయాత్రను ప్రారంభిస్తూ 10లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలన్నారు. ప్రతి సొసైటికి పది ఎకరాల భూమిని కేటాయించి తాటి, ఈత చెట్లకు నీటి సదుపాయం ఉండేలా ప్రభుత్వమే రక్షణ బాధ్యత చేపట్టాలన్నారు. గీత కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. గాడిపెల్లి నర్సయ్య, మొగలగాని రాజు, గునిగంటి వెంకన్న, గాడిపెల్లి వెంకన్న, కృష్ణ, సత్యనారాయణ, శ్రీనివాస్‌గౌడ్, పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో రైతుతోపాటు మూగజీవులు మృతి

ఇనుగుర్తి,ఆగష్టు 11, (ప్రభాతవార్త





విద్యుత్ ఘాతం తో రైతుతోపాటు మూగ జీవులు కుక్క,కోతి మృతి చెందిన అరుదైన సంఘ టన మండలంలోని చిన్న నాగారం గ్రామంలో ఆదివా రం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే...స్థానిక ఎస్సై రమేష్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం.. చిన్నముప్పారం గ్రామానికి చెందిన దర్శనం సోమయ్య (56)తన పొలం వద్ద వ్యవసాయ పనులు చేస్తుండగా,విద్యుత్ వైర్లు తాకి మృతి చెందటంతోపాటు మూగ జీవాలైన తన పెంపుడు కుక్క,కోతి ఇదే విద్యుత్ వైరుకు తగిలి మృతి చెందినట్లు తెలిపారు.మృతునికి భార్య,ఇద్దరు కుమారులున్నారు.మృతుని కుమారుడు దర్శనం రాము ఫిర్యాదు మేరకు ధరఖాస్తు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మండలం నుండి 15వేల మందిని తరలించాలి

### ప్రధాన సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్దాం

### సీఎం రేవంత్‌రెడ్డి సభను జయప్రదం చేయండి

### వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

**కారేపల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త :** సింగరేణి మండలం నుంచి 15వేల మందిని పరిశీలించాలని ఈ నెల 15న వైరాలో జరిగే సీఎం రేవంత్‌రెడ్డి సభను జయప్రదం చేయాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కాంగ్రెస్ శ్రేణులకు ఆదివారం పిలుపునిచ్చారు. కారేపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్ష/లు తలారి చంద్రప్రకాష్ అధ్యక్షతన మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ.... రైతులకు రూ. 2లక్షలు రుణమాఫీ చేసే క్రమంలో ఈ నెల 15న సీఎం రేవంత్‌రెడ్డి వైరాకు వస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు వైరా నియోజకవర్గ సమస్యలతో పాటు, కారేపల్లి మండల సమస్యలు కూడా విన్నవించుకోవచ్చని పేర్కొన్నారు. కారేపల్లి మండలం నుండి అధిక సంఖ్యలో ప్రజలను తరలించాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ప్రతి గ్రామ పంచాయితీ నుండి 300ల మందికి పైగా ప్రజలు ముఖ్యమంత్రి సభకు వచ్చేలా చూడాలని కోరారు. గ్రామాల్లో ముఖ్య నాయకులు పాత, కొత్త అనే భేదం లేకుండా సమిష్టి కృషితో పని చేయాలని సూచించారు. ప్రదానంగా కారేపల్లి, మాదారం, చీమలపాడు, వయా, తొడిదలగూడెం డబుల్ రహదారుల ఏర్పాటుకు ప్రతిపాధనలు పంపామన్నారు. కార్యకర్తలు ఐక్యతతో నడుచుకొని ముందుకు సాగాలని కోరారు. రైతులకు రూ. 2లక్షలు రుణమాఫీ చేసే కార్యక్రమంతో పాటు సీతారామ ప్రాజెక్టు ప్రారంభోత్స వం కార్యక్రమానికి ఈ నెల 15న సీఎం రేవంత్‌రెడ్డి వైరాకు వస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు వైరా నియోజకవర్గ మస్యలతో పాటు కారేపల్లి మండల సమస్యలు కూడా విన్నవించుకోవచ్చని పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టు నీటిని కారేపల్లి మండలానికి దప్పించాలని, కొత్తపోడు సమస్యలను పరిష్కరించాలని, అదే విధంగా పలు చోట్ల రోడ్లు మంజూరు చేయించి, గుంటు పడ్డ రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫైడ్ వైస్ చైర్మన్ బొర్ర రాజశేఖర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సౌజన్య, టీపీసీసీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, బానోత్ దేవలానాయక్, బానోత్ రాంమూర్తి నాయక్, పెద్దబోయిన ఉమాశంకర్, అడ్డగోడ ఐలయ్య, మాజీ ఎంపీపీ మాలోత్ శకుంతలా కిషోర్, మల్లెల నాగేశ్వరరావు, గుగులోత్ శ్రీను నాయక్, అజ్మీర నరేష్ నాయక్, కొల్లి వీరయ్య, దారావత్ వినోద్, కిలారి అప్పారావు, వెంకటేశ్వర్లు, వాంకుడోత్ గోపాల్ నాయక్, గుగులోత్ భీముడు, హీరాలాల్, ఈసాల ఛాయాదేవి, నాగవేణి, భూక్యా చాందిని, మేదర వీరప్రతాప్, తోని, మేదర రాజా, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## ఫంక్షన్ హాలును పరిశీలించిన జీఎం



**కారేపల్లి, ఆగస్టు 11., ప్రభాతవార్త :** వైరా నియోజకవర్గ శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు కారేపల్లి మండలంలో ఆదివారం సింగరేణి ఫంక్షన్ హాల్‌ని ఇల్లందు ఏరియా సింగరేణి సంస్థ జీఎం జాన్‌బాబు సందర్శించి పరిశీలించారు. కారేపల్లిలో సింగరేణి సంస్థ వారిచే కొత్తగా నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ పనులను చూశారు. ఈ నెల చివర్లో ఈ ఫంక్షన్ హాల్‌ని ప్రారంభించాలని ఆలోపు పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మేదరి టోనీ, మల్లెల నాగేశ్వరరావు, హనిఫ్, షఫీ, తొగరా శ్రీను, హరు తదితరులు పాల్గొన్నారు.

## 50 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయాలి

**కారేపల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త:** వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే ఎం రాందాస్ నాయక్‌కు ప్రగతిశీల మహిళా సంఘం పీవోడబ్ల్యు సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కమిటీ ఆధ్వర్యంలో సింగరేణి మండల కేంద్రంలో 50 పడకల ప్రభుత్వ ఆస్పటల్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆదివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.... ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ హాస్పటల్ సిబ్బంది డాక్టర్లు 24గంటలు స్థానిక మండల కేంద్రంలోని అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని అన్ని రకాల వ్యాధులకు మందులు అందుబాటులో ఉంచాలని కోరారు. ప్రస్తుతం వర్షాల మూలంగా మండలంలోని అజన్న గ్రామాలలో డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా లాంటి వ్యాధులు సోకి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని తక్షణమే గ్రామీణ ప్రాంతాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్, వీధిలైట్లు లేక ప్రజలు రాత్రి పూట తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, తక్షణమే సమస్యలను గుర్తించి న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి వై ప్రకాష్, ప్రగతిశీల మహిళా సంఘం పీవోడబ్ల్యు జిల్లా కార్యదర్శి వై జానకి తదితరులు పాల్గొన్నారు.

## బాణాల రాము ఆస్తులపై ఏసీబీ అధికారులు పూర్తి విచారణ చేపట్టాలి

### - విలేఖరుల సమావేశంలో హైకోర్టు న్యాయవాది లక్ష్మారెడ్డి

**పాల్వంచ టౌన్, ఆగస్టు 11 - ప్రభాతవార్త**



గత నెల 25వ తేదీన లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన పాల్వంచ టౌన్ ఎస్సై బాణాల రాము ఆస్తులపై ఏసీబీ పూర్తి విచారణ చేయాలని హైకోర్టు న్యాయవాది లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏసీబీకి చిక్కిన బాణాల రాముపై గతంలో పనిచేసిన ప్రదేశాల్లో పలు ఆరోపణలు ఎదుర్కొన్నాడని, మహిళలనే మానసికంగా వేదించాడని, వాటికి తగిన ఆధారాలు ఉన్నాయన్నారు. అతి పేదరికం నుంచి వచ్చిన రాముకు ఖమ్మంలో వనితా, వారి కుటుంబ సభ్యులకు అప్పుగా ఇచ్చానని చెప్తున్న రూ.38 లక్షలు ఎలా వచ్చాయో చెప్పాలన్నారు. ఆ మొత్తానికి ఇన్‌కం ట్యాక్స్ కట్టిన ఆధారాలను చూపాలన్నారు. అరెస్టు చేసిన దగ్గర నుంచి రాము అనుచరులు సోషల్ మీడియాలో మా క్లైంట్ శ్రావణి, వారి కుటుంబంపై పలు ఆరోపణలు చేస్తూ బెదిరిస్తున్నారని, బెదిరింపు చర్యలు ఆపక పోతే ఎస్సైతో పాటు అతని అనుచరులు కూడా చట్టపరంగా, న్యాయబద్ధంగా శిక్ష అనుభవించాల్సి వస్తుందని హెచ్చరించారు. రాము ఏసీబీకి పట్టుబడిన అనంతరం ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన రాము బాధితులు అనేక మంది తనను కలిశారని, ఈ వివరాలు కూడా తదుపరి వెల్లడిస్తామని తెలిపారు.

# మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య

**భీమదేవరపల్లి ఆగస్టు 11, (ప్రభాతవార్త) :**



ధర్మారం గ్రామంలో అప్పుచేసి మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానిక ఎస్సై సాయిబాబు తెలిపిన వివరాల ప్రకారం ధర్మారం గ్రామానికి చెందిన ముదిరాజ్ కులానికి చెందిన మారుపాక కళావతి రాజయ్య దంపతులకు శైలజ, రంజిత్ ఇద్దరు సంతానం 10 సంవత్సరాల క్రితం రాజయ్య మృతి చెందాడు. మృతుడు రంజిత్ తన సోదరి శైలజకు అప్పుచేసి వివాహం జరిపించాడు. అనంతరం మరికొంత అప్పుచేసి తను పెంకుటిల్లు కూలగొట్టి రేకులతో నివాసాన్ని కట్టుకున్నాడు. సోదరి వివాహానికి తన నివాసానికి ఎనిమిది లక్షల అప్పుచేసి తీర్చలేక మనస్థాపానికి గురై తెలంగాణలో ప్రతిష్టిగాంచిన కొత్తకొండ దేవస్థానం ప్రాంతంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడడంతో చికిత్స కోసం తరలించే ప్రయత్నంలో మృతి చెందాడు. మృతుడి తల్లి కేసు నమోదు చేసి దర్యాప్తు చెస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# గుర్తుతెలియని శవం లభ్యం

**వరంగల్ క్రైమ్, ఆగస్టు 11, (ప్రభాతవార్త) :**

ఆదివారం హనుమకొండలోని జేఎన్ఎస్ స్టేడియం నందు గార్డెన్ ఏరియాలో చెట్టుకు అందాజ 30-35 సంవత్సరాలు వయసుగల గుర్తుతెలియని యువకుడు చెట్టుకు ఉరేసుకొని మృతి చెందాడని హన్మకొండ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సతీష్ తెలిపారు. మృతుని శరీరంపై ఆరెంజ్ కలర్ టీ షర్ట్, మరియు కాకి కలర్లోయర్ కుడి చేతిపై టాటూ వేలికి ఉంగరం, ఎడమ కాలికి నల్లదారం, ఎత్తు అందాజా 6 అడుగుల ఎత్తు కలిగి ఉన్నారు. ఇట్టి మృతి చెందిన వ్యక్తిని గుర్తించి తగుసమాచారం హన్మకొండ ఇన్స్పెక్టర్ పై.సతీష్ 8712685113, ఎస్ఐ కె. సతీష్ 94937893321, 8712685002 గార్లకు మృతుడి వివరాలు తెలిసిన వారు ఇవ్వగలరని హన్మకొండ పోలీసులు తెలిపారు.

# పర్వతగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.ఆర్.ఎస్.ఐ. సస్పెండ్

**వరంగల్ క్రైమ్, ఆగస్టు 11, (ప్రభాతవార్త) :**

పర్వతగిరి ఇన్స్పెక్టర్తో పాటు విఆర్ఎస్ఐని సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. ఓ కేసు విషయంలో పర్వతగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇ. శ్రీనివాస్ నాయక్తోపాటు అప్పటి పర్వతగిరి ఎస్ఐగా విధులు నిర్వహించిన జి. అనిల్ కుమార్పై అవినీతి ఆరోపణలు రావడంతో దీనిపై పోలీస్ కమిషనర్ విచారణ ఆదేశాలు ఇవ్వడంతో ఈ అవినీతి వ్యవహారం పై అధికారులు ఇచ్చిన విచారణ నివేదిక ఆధారంగా అవినీతికి పాల్పడిన ఇరువురు అధికారులను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలస్ కమిషనర్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు.

# ఉరి పెట్టుకొని వ్యక్తి మృతి

**నడికూడ,(ప్రభాతవార్త):**

హన్మకొండ జిల్లా నడకూడ మండలం రాయపర్తి గ్రామంలో రాసమల్ల కొమురయ్య వయసు 80 అనే వ్యకి తన ఇంట్లో ఉరి పెట్టుకొని మృతి చెందాడు.గ్రామంలో తెలుస్తున్న సమాచారం ప్రకారం కొమురయ్య భార్య రెండు సంవత్సరాల క్రితం చనిపోగా ఇంట్లో ఒక్కడే ఉంటూ జీవనం సాగిస్తున్నాడు.తన ముగ్గురు కూతుర్లు వారు అత్తవారి ఇంటి వద్ద ఉంటున్నారు.ఆదివారం ఉదయం చుట్టు పక్కల వారు గమనించి చూడగా ఇంట్లో ఉరి పెట్టుకొని కనిపించడంతో వెంటనే వారి బంధువులకు సమాచారాన్ని అందజేశారు.ఇంట్లో ఒక్కడే ఉంటూ విసుగు చెంది ఉరి పెట్టుకొని చనిపోయి ఉంటాడని గ్రామంలో మాట్లాడుకుంటున్నారు.

# గరిడేపల్లిలో ఘనంగా తీజ్ పండుగ

## వేడుకల్లో పాల్గొన్న బానోత్ సుజాత మంగీలాల్

**కామేపల్లి, ఆగస్టు 11 (ప్రభాతవార్త):**

కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామంలో తీజ్ వేడుకలను గిరిజనులు ఆదివారం సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో కోలాహలంగా నిర్వహించారు.ఇట్టందు నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ నేత బానోత్ సుజాత మంగీలాల్ తీజ్ వేడుకల్లో పాల్గొన్నారు.గ్రామస్తులు, యువజనులు ముఖ్యంగా పెళ్ళి కాని యువతులు, గ్రామపెద్దలు వేడుకలలో పాల్గొని పూజలు నిర్వహించి నృత్యాలు చేసి సందడి చేశారు. మహిళలు, ఆడబిడ్డలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.గత ఏడాది కంటే ఈ ఏడాది వేడుకలకు రెట్టింపు దశలో ఆనందోత్సవంతో జరుపుకున్నారు.

# సర్వాయి పాపన్న జయంతిని ఘనంగా నిర్వహించాలి

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



ఈనెల 18న జరిగే సర్వాయి పాపన్న 374 వ జయంతి వేడుకలు గ్రామ, గ్రామాన వాడవాడల ఘనంగా నిర్వహించాలని సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పూదరి విజయ్ పిలుపునిచ్చారు. జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రాజమల్లు గౌడ్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి సర్వాయి పాపన్న అని, అలాంటి వ్యక్తి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు. రానున్న రోజుల్లో గీత కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వానికి తమ సమస్యలను తెలుపుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల అధ్యక్షులు మోటపోతుల దేవేందర్ గౌడ్, గౌడ సంఘం సీనియర్ నాయకులు బుర్ర నర్సయ్య గౌడ్, పూదరి శ్రీనివాస్ గౌడ్, మోతుకూరి శ్రీనివాస్ గౌడ్, దాసరి రామ్మూర్తి గౌడ్, దొమ్మటి రాజు గౌడ్, శ్రీపతి సురేష్ గౌడ్, పచ్చిమట్ల మొగిళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర సహాయ మంత్రి బండి పై అసత్య ఆరోపణలు తగవు

## రాష్ట్ర బిజెపి కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి

**మల్యాల, ప్రభాత వార్త:**



కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పై కాంగ్రెస్ నాయకుడు వెలిచాల రాజేందర్ రావు చేసిన ఆరోపణల పట్ల బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆదివారం మల్యాల మండల కేంద్రంలో జరిగిన బిజెపి ముఖ్య కార్యకర్తలు, నాయకులు సమావేశంలో మాట్లాడుతూ.... 60 సంవత్సరాల్లో దేశాన్ని, రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ తమ హయంలో మనోహరాబాద్, కొత్తపల్లి రైల్వే లైన్ పూర్తి చేయలేదని కొండగట్టుకు జాతీయ రహదారి నిర్మించలేకపోయారని, 60 ఏళ్ళలో కాంగ్రెస్ చేయలేని పనిని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరు సంవత్సరాలు చేసి చూపించారని ఆయన అన్నారు. కొండగట్టు పుణ్యక్షేత్రంకి ఇప్పటికే రైల్వే లైన్ ఉందని జగిత్యాల నుండి కొండగట్టు మీదుగా నాలుగు వరుసల జాతీయ రహదారి కూడా మంజూరై భూ సేకరణ టెండర్లు జరుగుతున్న విషయం గ్రహించాలని అన్నారు. 6500 కోట్లతో రామగుండం ఎరువుల కర్మాగారం 1100 కోట్ల విలువైన హసన్పర్తి, కరీంనగర్ రైల్వే లైన్ నిర్మాణం కొరకు ఫైనల్ లోకేషన్స్ సర్వే, కరీంనగర్ స్మార్ట్ సిటి కోసం ఏటా 100 కోట్లు, మండల కేంద్రాల నుండి డబుల్ రోడ్ల నిర్మాణం కు నిధులు మంజూరు చేయించిన బండి సంజయ్ కు పై అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు నేరెళ్ల శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గాజుల మల్లేశం, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, మాజీ ఎంపిటిసి సంఘని రవి, రాజన్న, సీనియర్ నాయకులు కొక్కెర మల్లేశం యాదవ్, కెల్లెటి రమేష్ యాదవ్, బొడిగె సురేష్, సామా మహిపాల్, ముత్యాల మధు, మోనిక్, ఆనందం, మహేష్, రవి, గౌతం, రాజు, వినోద్, శ్రీను, కొను శ్రీను, వెంకటేష్ పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

# ఘనంగా నేత్రదాత వెంకట్రాజ్యం సంస్మరణ సభ

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



నేత్రదానంతో ఇద్దరు అంధుల జీవితాలలో వెలుగులు నింపిన నేత్రదాత దోమకుంట్ల వెంకట్రాజ్యం సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని వారి నివాసంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు నరహరి మాట్లాడుతూ.... బంధుమిత్రులకు నేత్ర, అవయవ, శరీర దానాలపై అవగాహన కల్పించారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య విజయ లక్ష్మి, కుమారులు కోడండ్ల రమేష్ అనిత, శ్రీనివాస్ స్వాతిలకు, కూతురు అల్లుడు పాలడుగుల భారతీదేవి చంద్రశేఖర్ లకు జ్ఞాపికను అందజేసి ధన్యవాదాలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరహరి, గర్రెపల్లి వెంకటేశ్వర్లు, వొల్లాల బాపుశెట్టి, రావికంటి భగవాన్, దేవునూరి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిని ఆశీర్వదించిన మంత్రి పొన్నం

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక జన్మదినం సందర్భంగా రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు లను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ లు ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మంత్రి, ప్రణవ్ బాబు ఆకాంక్షించారు.

# వివాహ వేడుకల్లో జివిఆర్

**మానకొండూర్,(ప్రభాతవార్త) :**

మండల పరిధిలోని ఖాదం "గూడెం మాజీ సర్పంచ్ సాధవీని రాజుయాదవ్ మేనకోడలు వి వాహం ముంజంపల్లిలోని కేఎం" ఆర్ ఫంక్షన్హాల్లో నిర్వహి ంచగా ఈ వేడుకల్లో ఆదివారం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే అన్నారం గ్రామ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అట్ల గట్టయ్య మనవరాలు నామకరణ వేడుకల్లో జివి రామకృష్ణారావు పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శేఖర్గౌడ్, మాజీ సర్పంచ్ పృథ్వీరాజ్, పిట్టల మధు, శాతరాజు యాదగిరి, ఊడింటి శ్యామ్సన్, గట్టి గణేష్, పడకండి వీరేశం, పురం అనిల్, రామంచ గోపాల్రెడ్డి, నెల్లి శంకర్, చామంతుల శ్రీనివాస్, లింగయ్య, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సైక్లింగ్‌లో రాణిస్తున్న క్రిష్

**చూపరులను అబ్బురపరుసునతన్న విద్యార్థి వెంకటరామక్రిష్ణారెడ్డి**

**పదకొండేళ్లకే రికార్డుల మోత**

**విద్యార్థిని ప్రోత్సహిస్తున్న ఏజె పిడెల్ సైక్లింగ్ షోరూం యాజమాన్యం**

**హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థి తల్లిదండ్రులు**

**క్రిష్‌పై ఉమ్మడి జిల్లా వాసుల ప్రశంసల జల్లు**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

చిన్నతనం నుంచే క్రీడల్లో ఆసక్తిచూపుతూ పదకొండేళ్లకే రికార్డుల మోత మోగిస్తూ అటు చదువులోనూ నెంబర్ వన్‌గా కొనసాగుతూ పిట్టకొంచెం కూత ఘనం అన్న చందంలా ఉన్నాడు ఆ విద్యార్థి. చూపరులను అబ్బురపరుస్తూ సైక్లింగ్‌లో రాణిస్తూ స్వచ్ఛంద సంస్థల నుంచే కాకుండా పలువురి అధికారులు, మేధావులు, క్రీడా ప్రేమికుల నుంచి జనగామ జిల్లా వాసుల నుంచి ప్రశంసల జల్లు అందుకుంటున్నాడు ఆ విద్యార్థి. అతడే హన్మకొండలోని సన్ షైన్ పాఠశాలలో ఏడోతరగతి చదువుతున్న విద్యార్థి వెంకటరామక్రిష్ణారెడ్డి నిక్‌నేమ్ (క్రిష్). చిన్నతనం నుంచే క్రీడల్లో ఆసక్తి పెంచుకున్నాడు. హన్మకొండకు చెందిన ప్రవీణ్-శిల్పారెడ్డి దంపతుల కుమారుడు వెంకటరామక్రిష్ణారెడ్డి తండ్రి హోటల్ మేనేజ్‌మెంట్, తల్లి హౌస్‌వైఫ్. తల్లిదండ్రులు సైతం అతడిని క్రీడల్లో ప్రోత్సహిస్తూ ఉండేవారు. ఈ నేపథ్యంలో ఏజె పిడెల్ ఆధ్వర్యంలో సైక్లింగ్‌లో శిక్షణ పొందుతూ చురుకుగా ఉత్తమ సైక్లిస్టుగా (జూనియర్ విభాగంలో) రాణిస్తున్నాడు. అటు తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఇటు ఏజె పిడెల్ షోరూం యజమాన్యం గైడ్‌లైన్స్, సహకారం అందిస్తున్నారు. ఇంకేముంది విద్యార్థి వెంకటరామక్రిష్ణారెడ్డి (క్రిష్) పలుసైక్లింగ్ పోటీ విభాగాల్లో చురుకుగా పాల్గొంటూ ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ పలువురి మన్ననలు పొందుతున్నాడు. దీంతో ఆ విద్యార్థి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం





చేస్తున్నారు.

**క్రిష్ రికార్డులు... ఏజె పిడెల్ ప్రతినిధుల ప్రోత్సాహం..:**

నాలుగేళ్ల క్రితం వ్యాపారవేత్తలైన హన్మకొండకు చెందిన ఎలిశాల జయంత్, చకిలం అవినాథ్‌లు హన్మకొండ బాలసముద్రంలోని ఏకశిల పార్కు దగ్గర ఏజె పిడెల్ షోరూంను ఏర్పాటు చేశారు. జయంత్ అవినాథ్ ఇద్దరూ స్నేహితులు వీరు సైక్లిస్ట్‌ను ప్రోత్సహిస్తుంటారు. వీరి స్నేహితులైన కుసుమ నిఖిల్ (ఈవెంట్ కండక్టర్) అండ్ టీమ్ సైతం సైక్లిస్టులకు పలు విభాగాల్లో సైక్లింగ్ పోటీలు నిర్వహిస్తుంటారు. నాటినుంచి నేటివరకు ఈ సంస్థ యాజమాన్యం ప్రతినిధులు గణతంత్ర, స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని సైక్లింగ్ పోటీలు నిర్వహిస్తుంటారు. ఈ రెండుసందర్భాల్లోనే కాకుండా ఛాలెంజింగ్ ఈవెంట్స్, మంత్లీ ఈవెంట్స్ సౌతం కండక్ట్ చేస్తుంటారు.

**పలు విభాగాల్లో రాణిస్తూ..:**

సుమారు సంవత్సరం క్రితం విద్యార్థి వెంకటరామక్రిష్ణారెడ్డి (క్రిష్) ఏజె పిడెల్ యాజమాన్యం షోరూం ప్రతినిధులు నిర్వహించిన హన్మకొండ టు ఛాగల్ 74కి.మి. హన్మకొండ టు కోమల్ల టోల్‌ప్లాజా వరకు 76కి.మీ సైక్లింగ్ ఈవెంట్లలో రికార్డుల మోత మోగించాడు. దీంతో పలువురు అధికారులు, మేధావులు క్రీడాకోచ్‌లు, క్రీడా ప్రేమికుల మన్ననలు పొందుతూ వస్తున్నాడు. క్రిష్ పలు సైక్లింగ్ ఈవెంట్లలో ప్రతిభ కనబరుస్తుండడంతో ఉమ్మడి జిల్లా వాసుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

**తాజాగా హన్మకొండ టు జనగామ..:**

తాజాగా శనివారం హన్మకొండ టు జనగామ వరకు నిర్వహించిన సైక్లింగ్ ఈవెంట్ (77 కి.మీ.)లో విద్యార్థి వెంకటరామక్రిష్ణారెడ్డి (క్రిష్) చురుకుగా వ్యవహరించి చూపరులను అబ్బుపరిచాడు. దీంతో జనగామ ఏసీపీ పార్థసారథి, సీఐ దామోదర్‌రెడ్డి, ఎస్ఐ శ్వేత తోపాటు పలవురు పోలీస్ సిబ్బంది ఏజె పిడెల్ ప్రతినిధులు నిర్వహించిన సైక్లింగ్ ఈవెంట్‌కు జనగామలో ఘనస్వాగతం పలికారు. అనంతరం జనగామ పట్టణంలో ఏసీపీ పార్థసారథి ఆధ్వర్యంలో క్రీడాకారులకు, సైక్లిస్టులకు అల్పాహారం ఏర్పాటుచేశారు. కాగా, ఈ సైక్లింగ్ మారథాన్‌లో సుమారు 50మంది సైక్లిస్టులు పాల్గొన్నారు. సైక్లింగ్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థి వెంకటరామక్రిష్ణారెడ్డి (క్రిష్)ను ఏసీపీ పార్థసారథితోపాటు జనగామ పోలీస్ సిబ్బంది, జనగామ జిల్లా వాసులు, క్రీడా కోచ్‌లు అభినందించారు.

# రోగులపాలిట యమపాశం.. రోహిణి ఆసుపత్రి

మొదటి పేజీ తరువాయి

వైద్యం వికటించి రోగులు వికటించిన ఉన్నతాధికారులు స్పందించని వైనం. హన్మకొండ నగరంలోని రోహిణి ఆసుపత్రులు కాలం చెల్లిన కల్తీ మందులు విక్రయాలు బయటపడ్డా సంబంధిత అధికారులు కాసులకు కక్కుత్తిపడ్డారా అనే విమర్శలు నగరంలో గుప్పు మంటున్నాయి. రోహిణి ఆసుపత్రి ఫార్మసిలో జరిగిన ఈ తతంగం వెనుకాల బడాబాబులు ఉన్నారనే వార్తలు నగరంలో దహణంలా వ్యాపిస్తున్నాయి. చిన్న విషయానికి స్పందించే అధికారులు నిబంధనలు పాటించకుండా రోగుల వద్ద నుండి అధిక మొత్తంలో లక్షలు గుంజుతున్నా అధికారుల నిఘా మాత్రం నామమాత్రమే కొన్ని ప్రధాన పత్రికలతో పాటు వార్త జాతీయ దినపత్రికలో వరుస కథనాలు వస్తుంటే వివరణ కోసం ప్రభాతవార్త ప్రతినిధి ఫోన్ చేసినా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ స్పందించడం లేదంటే ఈ వ్యవహారంలో ఉన్నతాధికారులు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్లకు ముడుపులు ముట్టాయా అనే సందేహాలు వెలువడుతున్నాయి. జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రోహిణి ఆసుపత్రి కూతవేటులో ఉండటం ప్రధాన రహదారిపై ఉన్న రోహిణిలో బహిరంగగానే కాలం చెల్లిన, నకిలీ మందులు ఫార్మసీలో విక్రయిస్తున్నప్పటికి అధికారులు గమ్మున ఉండటం ఏమిటని హన్మకొండ నగర వాసులు ప్రశ్నిస్తున్నారు. గతంలో నిబంధనలకు తూట్లు పొడిచి పలువురు రోహిణి ఆసుపత్రి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోకుండా వదిలేయడం నెలవారి మామూళ్ల మత్తులో అధికారులు మునిగి తేలడం శరామామూలే అయింది.

రోహిణి ఆసుపత్రిలాగానే నగరంలోని పలు కార్పొరేట్ ఆసుపత్రులు సైతం రోగులను నిలువు దోపిడి చేస్తున్నా పట్టింపు లేదా అని ఉన్నతాధికారులు స్పందించరా అని ఓరుగల్లు నగర ప్రజలు సంబంధిత అధికారుల పట్ల విచారం వ్యక్తం చేస్తున్నారు. హన్మకొండ జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి రోహిణి ఆసుపత్రిలో జరిగిన సంఘటనపై స్పందించాలని అధికారులచే సమగ్ర విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని అదేవిధంగా నగరంలో విచ్చలవిడిగా అర్హత లేని నకిలీ వైద్యులు సైతం ఆసుపత్రులను ఏర్పాటు చేసి రోగుల వద్ద నుండి లక్షల రూపాయలు దండుకుంటున్నారని ల్యాబ్‌లు, స్కానింగ్ సెంటర్లు, ఫార్మసీ, కార్పొరేటు ఆసుపత్రుల వైద్యులు కమీషన్లు దండుకోవడానికి అవసరం లేని టెస్టులు రాస్తూ ఆర్థికంగా పేదలను నిలువు దోపిడి చేస్తున్నారు.

ముఖ్యంగా ఈ వర్షాకాలంలో నగరంలో అపరిశుభ్రత, దోమలబెడదతో పాటు చిన్న చినుకు పడితే బురదమయం అవుతున్న నేపథ్యంలో నగరంలో అనేక అంటువ్యాదులు ప్రభలుతుండటంతో నగర ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. విష జ్వరాలతో పాటు అనేక వ్యాదులకు ఆసుపత్రులన్ని కిటకిటలాడుతున్నాయి. దక్షిణ తెలంగాణలోనే పేరుగాంచిన వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో మెరుగైన వైద్యాన్ని అందించడంలో ప్రభుత్వ డాక్టర్లు విఫలం అవుతున్నాయనే విమర్శలు ఉన్నాయి. నగరంలోని కార్పొరేషన్ పరిధిలో వాడ వాడన ప్రభుత్వ వైద్యులు క్యాంపులు నిర్వహించి నగర ప్రజలకు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలందించాలని జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు మంత్రులు, వాడవాడన ప్రభుత్వ వైద్యులను పంపించి పరీక్షలు నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని ఓరుగల్లు నగర ప్రజలు కోరుతున్నారు.

# సివిల్ ఆసుపత్రిలో మందుల కొరత

మొదటి పేజీ తరువాయి

వైద్యులు చేసేదేమి లేక ప్రైవేట్ ఆసుపత్రులకు మందులు రాయడం పరిపాటిగా మారింది. అత్యవసర సేవలు నిలిపివేసిన వైద్యులు ప్రతి కేసును ఎంజీఎంకు రెఫర్ చేయడం వల్ల సామాన్య ప్రజలు ప్రాణాలు కోల్పోవాల్సిన దుస్థితి నెలకొందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రిని 30 పడకల నుండి 50 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేశారు. అన్ని అంగులతో ఆసుపత్రిలో రోగులకు వైద్య సేవలను అందించేందుకు చర్యలు తీసుకున్నారు. అయితే జిల్లాలో సివిల్ ఆస్పత్రి సేవలను కొనియాడుతూ జిల్లా అధికారులు కితాబు ఇచ్చారు. ఇప్పటివరకు బాగానే ఉన్నా ఆస్పత్రిలో గత నెలరోజులుగా మందుల కొరత ఏర్పడడం వల్ల వైద్య సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. అత్యవసర సేవల కోసం వచ్చేవారిని మందుల కొరత మూలంగా ఎంజీఎంకు తరలించడం వల్ల మధ్యలోనే ప్రాణాలు కోల్పోవాల్సిన దుస్థితి నెలకొందని రోగులు ఆరోపిస్తున్నారు. స్వల్పపాటి రోగాలకు సైతం మందుల కొరత మూలంగా ప్రైవేటు మెడికల్ షాపులక మందులు రాయవలసి వస్తుందని వైద్యులు తెలపడం గమనార్హం. ప్రస్తుతం సీజన్ వ్యాధులతో రోగులు వందల సంఖ్యలో పెరిగిపోవడం వల్ల ఆసుపత్రిలో కనీస వైద్య సేవలు అందడం లేదనీ రోగులు ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత జిల్లా అధికారులు, స్పందించి ఆసుపత్రిలో కొరత లేకుండా మందులను సరఫరా చేసి రోగులకు వైద్య సౌకర్యాలు అందించాలని ప్రజలు, రోగులు విజ్ఞప్తి చేస్తున్నారు గతంలో ఇక్కడ పనిచేసిన సూపరిండెంట్‌ను జిల్లా అధికారులు బదిలీఈ చేయడం వల్ల చిట్యాల సివిల్ ఆస్పత్రికి రావడానికి విముఖత చూపించడం వల్ల ఇప్పటివరకు సూపర్డెంట్ పోస్టు ఖాళీగానే దర్శనమిస్తుంది. జిల్లా వైద్యాధికారు స్పందించి ఖాళీగా ఉన్న సూపర్డెంట్ పోస్టులు భర్తీ చేసి ఆసుపత్రి సేవలను మెరుగుపరచాలని కోరుతున్నారు.

# రుణమాఫీ అందని రైతులు

మొదటి పేజీ తరువాయి

కేవలం పట్టాదారు పాసుపుస్తకంను ఆధారంగా చేసుకుని రుణమాఫీ చేస్తామని, ఎటువంటి అవరోదాలు లేకుండా అమలు చేస్తామని ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ చాలా మంది రైతులకు రుణమాఫీ కాక ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రంలోని రైతులకు రుణమాఫీ విషయంలో రెండు విడతలుగా రుణమాఫీ చేసినట్లు ప్రకటించగా ఇందులో చాలా మంది రైతులకు రుణమాఫీ అయినట్లు ప్రభుత్వం నుంచి మెసేజ్ రాకపోవటం పట్ల రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం తీరుపై సర్వత్రా విమర్శలు, నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణ మాఫీ చేయగా మొదటి విడత లక్ష లోపు రైతులకు 16502 మందికి రూ. 85,00, 12, 230, రెండవ విడతగా లక్షన్నరలోపు 8754 మంది రైతులకు రూ. 95, 95, 47, 866 లకు రుణమాఫీ చేయటం జరిగింది.

**రేషన్‌కార్డు లేదని ఎంతో మందికి...**

కాంగ్రేస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తుందని నమ్మిన వారికి కొంత మందికి అందని ద్రాక్షగా మిగిలింది. అనేక కారణాలతో రేషన్‌కార్డులేని వారికి రుణమాఫీ జరగలేదు. రేషన్‌కార్డు ప్రామాణికం కాదని చెప్పిన ప్రభుత్వం అట్టి వారికి రుణమాఫీ చేయకపోవటం పట్ల నిరసన వ్యక్తం చేస్తున్నారు. రేషన్‌కార్డులు లేని వారికి కుటుంబ సభ్యుల నిర్ధారణ జరగాలని వారికి రుణమాఫీ నిలిపివేయటం జరిగింది. ప్రభుత్వం బాహాటంగా రేషన్‌కార్డు ప్రామాణికం కాదని చెబుతుండగా మరో వైపు వారికి రుణమాఫీ చేయకపోవటం పట్ల ప్రభుత్వ ద్వంద వైఖరికి నిదర్శనమని వాపోతున్నారు. రేషన్‌కార్డు లేని వారు వందలాది మంది రైతులు వ్యవసాయ అధికారుల చుట్టూ తిరుగుతూ మా పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని జిల్లా వ్యవసాయాధికారితో పాటు మండలాలకు చెందిన మండల వ్యవసాయ అధికారులు సైతం ఎటువంటి ఖచ్చితమైన సమాచారం ఇవ్వకపోవటంతో రేషన్‌కార్డులు లేని రైతులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**సాంకేతిక కారణాలు.. మరో వైపు కార్యదర్శుల నిర్లక్ష్యం...**

మొదటి, రెండవ విడత రుణమాఫీ సాంకేతిక కారణాలు రైతులకు అడ్డంకిగా మారాయి. మూడో విడత రుణాలకు వివరాలు సకాలంలో సకాలంలో ఆన్‌లైన్ చేసి ప్రభుత్వానికి పంపించటంలో పలువురు కార్యదర్శులు నిర్లక్ష్యం చేస్తున్నట్లు తెలుస్తోంది. 2018 డిసెంబర్ 12వ తేదీ నుండి 2024 డిసెంబర్ 9వ తేదీ వరకు రుణాలు పొందిన వారికి రుణమాఫీ వర్తిస్తుందని కాంగ్రేస్ ప్రభుత్వం ప్రకటించింది. కాని కొంత మంది కార్యదర్శులు సకాలంలో రుణమాఫీకి అర్హత కలిగిన వారి సమాచారంను ప్రభుత్వంకు అందజేయటంలో జాప్యం చేస్తున్నట్లు సమాచారం.

ఇదిలా ఉండగా కొంత మంది రైతులకు రుణమాఫీ విషయంలో డేటా నాట్ ఫౌండ్ అని చూపిస్తుందని పలువురు రైతులు వాపోతున్నారు. బ్యాంకులను సంప్రదిస్తే ఎటువంటి సమాచారం మావద్ద లేదని పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రుణమాఫీ పిర్యాదు ఎవరికి చేయాలి..?**

రుణామాఫీ విషయంలో పిర్యాదు చేయాలని వ్యవసాయ శాఖ ప్రకటిస్తున్నప్పటికి ఎవరికి చేయాలి అనే స్పష్టమైన వివరాలను పేర్కొనకపోవటం పట్ల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా జిల్లాలోని రైతులు రుణమాఫీ విషయంలో ఎటువంటి ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయాధికారి ఎం విజయ్‌భాస్కర్ ఒక ప్రకనటలో తెలిపారు. రుణమాఫీ గురించి రైతుల నుంచి పిర్యాదులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. గ్రామస్థాయిలో ఉండే ఏఈఓ, మండల స్థాయిలో ఉండే ఏవోను సంప్రదించాలని ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా జిల్లా స్థాయిలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. సమస్యలు, వివరాలను కమీషనరేట్‌కు పంపటం జరుగుతుందని ప్రకటించారు. కాని ఎక్కడ కూడా హెల్ప్ డెస్క్‌కు సంబందించిన వివరాలను పిర్యాదు చేసేందుకు ఆయా రైతులకు వివరించకపోవటం పలు ఆరోపణలకు తావు ఇస్తున్నది. అంతే కాకుండా జిల్లా వ్యవసాయాధికారితో పాటు ఇతర మండల స్థాయి అధికారులు సైతం రుణమాఫీ విషయంలో రైతులకు అవగాహన కల్పించటం కోసం ఎటువంటి చర్యలు తీసుకోకపోవటం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ శాఖకు చెందిన అధికారులు జిల్లాలోని గ్రామాల్లో రైతులు ఎదుర్కోంటున్న సమస్యలను అడిగి తెలుసుకునే ప్రయత్నం చేయకపోవటం గమనార్హం.

**=పలు కారణాలతో రుణమాఫీ జరగలేదు...**

భూపాలపల్లి జిల్లాలో రెండు విడతలుగా రైతు రుణమాఫీ జరిగినా చాలా మంది రైతులకు వివిధ కారణాలతో రుణమాపీ కాలేదని జిల్లా వ్యవసాయాధికారి ఎం విజయభాస్కర్ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. కుటుంబ సభ్యుల నిర్ధారణ జరగకపోవటం, రేషన్‌కార్డు లేకపోవటం, ఆధార్‌లో ఒక పేరు రుణఖాతాలో మరో పేరు ఉండటం, ఇంటిపేరు కానీ తన పేరు కాని మార్పు ఉండటం, ఒక ఆధార్‌కార్డు మరోకరికి ఉండటం, పట్టాదారు పాస్ బుక్ లేకుండా రుణం పొంది ఉండటం, కుటుంబ సభ్యుల్లో ఒకరు ప్రభుత్వ ఉద్యోగులై ఉండటం వారి పేర్లు రేషన్‌కార్డులో తొలగించటం, ఒకే రుణఖాతా కలిగిన రైతులు ఇద్దరు, లేదా ముగ్గురు ఉండటం ఇలా 31 కారణాలను గుర్తించటం జరిగిందన్నారు. ఆ రైతులు పరిష్కారం కోసం జిల్లా వ్యవసాయాధికారి, మండల కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నట్లు స్వయానా జిల్లా వ్యవసాయాధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతులకు ఎటువంటి సమస్యలు ఉన్నా రాత పూర్వకంగా పిర్యాదు చేస్తే పరిష్కారం నిమిత్తం కమీషనరేట్‌కు పంపించటం జరుగుతుందని విజయభాస్కర్ ఆ ప్రకటనలో తెలిపారు. ఇదిలా ఉండగా రైతు రుణమాఫీ విషయంలో వివరాల కోసం జిల్లా వ్యవసాయాధికారి ఎం విజయభాస్కర్ వివరణ కోసం ప్రయత్నించగా ఫోన్ లిఫ్ట్ చేయటం లేదు.